# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 61 | హైదరాబాద్ | మంగళవారం 19-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00




అమరావతికి కొత్త రూపు... సీఆర్డీఏ సమావేశంలో చంద్రబాబు సర్కార్ కీలక అడుగులు

11లో

## నేటి భారతం...


- అదృష్టం అంటే ధనం, ఆస్తులుండటం కాదు..
- చేతి నిండా పని, కడుపునిండా తిండి, కంటి నిండా నిద్ర..
- కష్ట సుఖాలను పంచుకునే సన్నిహితులుండటమే..
- అందుకే జీవితంలో ఎవరినీ దూరం చేసుకోకు..
- శత్రుత్వం అసలు పెంచుకోకు..
- చిరునవ్వు ఆభరణంగా, మంచితనాన్ని కప్పకుని..
- మనిషిగా జీవించు.. ఒక్కటి గుర్తుపెట్టుకో..
- ఒకే ఒక్క రోజు బ్రతికే పువ్వే తల ఊపుతూ
- విరబూసి నవ్వుతూ ఉంటుంది..
- నూరేళ్ళు బ్రతికే మనం చిరునవ్వుతో బ్రతకలేమా ?
- బ్రతికేద్దాం నేస్తం.. మనకు ఉన్నది ఒక్కటే జీవితం..
- మరుజన్మ ఉన్నదో లేదో..? ఈ జన్మలోనే
- చరితార్థులుగా మిగిలిపోదాం..



- నంబియో సేఫ్టీ నివేదికలో సంచలన విషయాలు..
- ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందా..?
- నేరాల తీవ్రత పెరిగిపోయింది..

12లో

# హైదరాబాద్ నగరం.. సురక్షితం కాదా..?



హైదరాబాద్ మహానగరం అంటేనే ప్రపంచంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది.. ఇక్కడి వాతావరణం.. భౌగోళిక పరిస్థితులు.. అతి తక్కువ కాస్ట్ ఆఫ్ లీవింగ్, శ్రమకు తగ్గ ఫలితం, ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పని దొరికే పరిస్థితులు.. రెండువేల రూపాయలు సంపాదించే వారైనా.. రెండు లక్షలు సంపాదించేవారైనా సౌఖ్యంగా జీవించగలిగే అనుకూల పరిస్థితులు నెలకొన్న ఏకైక పట్టణం హైదరాబాద్.. ఇందులో ఎలాంటి సందేహం లేదు.. కానీ కాలానుగుణంగా హైదరాబాద్ నగరానికి ఉన్న ప్రత్యేకతలు ఒక్కొక్కటిగా నీరుగారిపోతున్నాయి.. ఇదే ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.. కారణాలు ఏమిటి అని ప్రశ్నించుకుంటే అనేక జవాబులు కనిపిస్తున్నాయి.. నిరుద్యోగం, రాజకీయ ప్రాభల్యం, అవినీతి, ఆక్రమణలు, నేర ప్రవృత్తి, మహిళలకు కరువైన రక్షణ, మాదక ద్రవ్యాల విచ్చలవిడి సరఫరా.. ఇంకా మరెన్నో నగర జీవన శైలిని మార్చేస్తున్నాయి.. రక్షణ అనే మూడు అక్షరాలు కనుమరుగైపోతున్నాయి.. ఈ పరిస్థితుల్లో మార్పుకోసం మునుపటి ప్రాభవం కోసం అహర్నిశలు శ్రమిస్తోంది " ఫోరం ఫేర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ".. ఇటీవల వెలువడిన ఒక నివేదిక ఆందోళన కలిగిస్తోంది.. హైదరాబాద్ మహానగర భవితవ్యంపై నీలి నీలినీడలు ప్రసరిస్తోంది.. ఆ నివేదికలోని సారాంశం మీముందుకు తీసుకుని వస్తున్నాం..



12లో

# గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి

**: సీఎం రేవంత్‌రెడ్డి**

- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి

## కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి

**: నిర్మలా సీతారామన్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి**



11లో



రామంతాపూర్ ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

12లో




వినాయకుడి మండపానికి రూ.474 కోట్లకు ఇన్సూరెన్స్

12లో

## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవితలది కీలక పాత్ర

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి**

- హెచ్‌సీఏ అవకతవకల్లో క్విడ్ ప్రోకో జరిగిందన్న గురువారెడ్డి
- సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వెల్లడి
- కేటీఆర్ బంధువు రాజ్ పాకాలకు టిక్కెట్ల కాంట్రాక్టు ఇచ్చారని విమర్శ





హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కీలక పాత్ర పోషించారని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి

తరువాయి 12లో

## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు.. భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

- భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్లేనని ఆరోపణ



11లో

## అలాస్కా ఆశలు ముగిసినట్టే

అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో యుద్ధాలన్నీ ఆపేస్తా.. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ అమెరికన్లకు ఇచ్చిన హామీ ఇది. కానీ.. ఎన్నికల్లో గెలిచి 9 నెలలైంది. అధికారం చేపట్టి ఆరు నెలలు దాటింది. ఉక్రెయిన్?రష్యా యుద్ధం, ఇజ్రాయెల్?ఇరాన్, హమాస్ యుద్ధం కొనసాగింది. ఇటీవలే సీజ్‌ఫైర్ జరిగింది. ఇక ట్రంప్ అధికారంలోకి వచ్చాక భారత్, పాకిస్తాన్, థాయ్‌లాండ్?కంబోడియా యుద్ధాలు జరిగాయి. ముఖ్య విషయం ఏమిటంటే.. అమెరికా ఇరాన్‌పై దాడి చేసింది. ఈ క్రమంలో తనకు నోబెల్ శాంతి బహుమతి కావాలని మోజు పడుతున్న ట్రంప్.. ఎట్టకేలకు రష్యా?ఉక్రెయిన్ వార్ ఆపేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో జరిగిన ఒక ముఖ్యమైన సమావేశం శుక్రవారం జరిగింది. అయితే ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఎటువంటి అధికారిక ఒప్పందం లేకుండానే ముగిసింది. రెండున్నర గంటలకు పైగా సాగిన ఈ చర్చలు, అనేక అంశాలపై దృష్టి సారించినప్పటికీ, శాంతి ఒప్పందం కుదరకపోవడం గమనార్హం. ఈ సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో ఒక అడుగుగా భావించబడినప్పటికీ, పలు సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు.సమావేశం అనంతరం ట్రంప్ తన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సమావేశాన్ని ఫలప్రదమైనదిగా అభివర్ణించారు. అనేక అంశాలపై చర్చలు జరిగాయని, కొంత పురోగతి సాధించినప్పటికీ, కొన్ని కీలక సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని వెల్లడించారు. అధికారిక ఒప్పందం కుదరాలంటే, అన్ని విషయాలపై రాజీ సాధించి సంతకాలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ?క, యూరోపియన్ యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరుపుతానని, అలాగే పుతిన్‌తో మరోసారి సమావేశమవుతానని ట్రంప్ పేర్కొన్నారు.పుతిన్ ఈ సమావేశాన్ని నిర్మాణాత్మకంగా అభివర్ణించారు, ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు తాను నిజాయతీగా ఉన్నానని వ్యక్తం చేశారు. ఈ భేటీ వివాదానికి ముగింపు పలకడానికి ఒక ప్రారంభ దశగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ, ట్రంప్‌తో తన సంబంధాన్ని వ్యాపార లాంటిదిగా పేర్కొన్న పుతిన్, ట్రంప్ అధికారంలో ఉండి ఉంటే ఉక్రెయిన్ యుద్ధం జరిగి ఉండేది కాదని వ్యాఖ్యానించారు. అలాగే, రష్యా?అమెరికా సంబంధాలను మెరుగుపరచడంలో ట్రంప్ పాత్రను కొనియాడారు.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో అత్యంత కీలక సమావేశం జరిగింది.యుక్రెయిన్ యుద్ధంలో శాంతిని తీసుకొచ్చేందుకు దీన్నొక ముఖ్య ఘట్టంగా పరిగణించారు.కానీ, ఎలాంటి ఒప్పందం, కాల్పుల విరమణ ప్రకటన లేకుండా ఈ సమావేశం ముగిసింది.ఈసారి మాస్కోకు రావాలని మాత్రమే ఆహ్వానం అందింది.మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. వాటిల్లో కొన్నింటికే సమాధానాలు లభించాయి.మూడు సంవత్సరాలకు మించిన కాలం నుంచి ఉక్రెయిన్ తో రణం సాగిస్తూ.. ప్రపంచం మీద తన పట్టును నిరూపించుకుంటున్నారు.ఉక్రెయిన్ తో యుద్ధాన్ని నిలిపివేయడానికి ఇటీవల అలస్కాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ అయ్యారు. సాధారణంగా రెండు అగ్రరాజ్యాల అధిపతులు భేటీ అయితే ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తుంది. వీరిద్దరి భేటీని కూడా ప్రపంచ దేశాలు ఆసక్తిగానే చూసాయి.. అయితే గ్లోబల్ మీడియా వీరిద్దరి భేటీ మీద ఒక సంచలన కథనాన్ని ప్రసారం చేసింది.. ఎందుకంటే అలస్కాలో ట్రంప్ తో భేటీ అయింది పుతిన్ కాదని.. అతడి బాడీ డబుల్ అని సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. చెవుల వెంట్రుకలు ఉన్నాయని.. చర్మం ముడతలుగా కాకుండా కాంతివంతంగా కనిపిస్తోందని.. నిటారుగా నడవకుండా.. కాస్త వంగి వెళ్తున్నారని.. అసలు పుతిన్ ఇలా ఉండాలని గ్లోబల్ మీడియా తన కథనంలో పేర్కొంది. గ్లోబల్ మీడియా తన ప్రసారం చేసిన కథనానికి బలమైన ఆధారాలు కూడా చూపించింది.సినిమాల్లో హీరోలు డూప్ ల సహాయంతో కొన్ని సన్నివేశాలలో నటిస్తుంటారు. రాజకీయ నాయకులకు కూడా డూప్ లు ఉంటారని? పుతిన్ నిరూపించారు. వాస్తవానికి పుట్టిన కొంతకాలంగా పార్కిన్ సన్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన కాళ్లు సరిగా పనిచేయడం లేదని.. చేతులు కూడా సహకరించడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. క్రమక్రమంగా ఆయన ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని.. అధికారిక కార్యక్రమాలను, సమీక్షలను నిర్వహించలేక పోతున్నారని సమాచారం. కొన్ని సందర్భాలలో ఆయన శరీరం కూడా వణికి పోతున్నదని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి.సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఉక్రెయిన్ లో పర్యటించారు. మారియా పోల్ నగరంలో కలియతిరి గారు. యుద్ధం మొదలైన సందర్భంగా మరియాపోల్ ఉక్రెయిన్ లో ఉండేది. తర్వాత దానిని రష్యా స్వాధీనం చేసుకుంది. ఇది ఈ రెండు దేశాలకు సరిహద్దులో ఉంటుంది. అయితే నాడు ఆ నగరంలో పర్యటించినప్పుడు పుతిన్ స్వయంగా కారు నడిపారు. రష్యా చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. అయితే దీనిని రష్యా మీడియా గొప్పగా పేర్కొనగా.. ఇతర గ్లోబల్ మీడియా రంధ్ర అన్వేషణ చేసింది. పార్కిన్ సన్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కారు ఎలా డ్రైవ్ చేస్తారని వాదించింది. కారు నడిపింది పుతిన్ కాదని.. అతని మాదిరిగా ఉన్న బాడీ డబుల్ అని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానించింది. ఇప్పుడు అదే అంశాన్ని గ్లోబల్ మీడియా ప్రస్తావిస్తోంది. పుతిన్ ఆరోగ్యం బాగోలేదని.. అందువల్లే ట్రంప్ తో భేటీకి బాడీ డబుల్ ను పంపించారని గ్లోబల్ మీడియా ఆరోపిస్తోంది. మరి దీనిపై రష్యా ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.యుక్రెయిన్ యుద్ధం విషయంలో ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించనప్పటికీ, రష్యా, అమెరికాల మధ్య సంబంధాలను ఈ సమావేశం మరింత దగ్గర చేసింది.

# అమరావతి నిర్మాణంలో మరో దేశం

విజయవాడ, ఆగస్టు 18

అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతూ.. ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఓ దేశం ముందుకు వచ్చింది.ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నాం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నాం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.నవ నగరాల్లో



అమరావతిని నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను(ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే 2019లో ప్రభుత్వం మారడం.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సి ఆర్ డి ఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానించింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో వియత్నాం ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# అనంతలో ఏం జరుగుతోంది

అనంతపురం, ఆగస్టు 18,

ప్రముఖ తెలుగు నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ బూతులు తిట్టినట్టు ఒక ఆడియో ఉదయం నుంచి వైరల్ అవుతున్నది.. జూనియర్ ఎన్టీఆర్ పై వెంకటేశ్వర ప్రసాద్ అనుచితంగా వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో, సినీ వర్గాల్లో సంచలనం కలిగించాయి. వెంకటేశ్వర ప్రసాద్ ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడం వెనుక ఎవరైనా ఉన్నారా అనే చర్చ కూడా మొదలైంది. వాస్తవానికి జూనియర్ ఎన్టీఆర్ కు, వెంకటేశ్వర ప్రసాద్ కు ఎటువంటి వివాదాలు లేవు. అయినప్పటికీ ఆయన జూనియర్ ఎన్టీఆర్ ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు ఎలా చేశారంటూ అభిమానులు మండిపడుతున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో ప్రకారం.. వెంకటేశ్వర ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పై అసభ్యమైన పదజాలం ఉపయోగించారు. ఆయన సినిమాలను ఆడ నిచ్చేది లేదని హెచ్చరించారు. బాబు కుమారుడికి హరికృష్ణ కుమారుడు వ్యతిరేకంగా ఉన్నారని.. అందువల్లే ఆయన చిత్రాలను బహిష్కరించాల్సి ఉంటుందని వెంకటేశ్వర ప్రసాద్ స్పష్టం చేశారు వార్ 2 సినిమా ప్రదర్శనను అనంతపురంలో నిలిపివేస్తామని హెచ్చరించారు.. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. వీటిని ఎన్టీఆర్ అభిమానులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అనంతపురం కు చెందిన ధనుంజయ నాయుడుతో మాట్లాడుతూ వెంకటేశ్వర ప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. సినిమా ప్రదర్శనకు ధనుంజయ నాయుడు వెంకటేశ్వర ప్రసాద్ ను ఆహ్వానించినప్పటికీ ఆయన రాలేదు. పైగా మరిత ఆగ్రహంతో జూనియర్ ఎన్టీఆర్ పై దూషణలు చేశారని తెలుస్తోంది. ఎమ్మెల్యే మాట్లాడిన ఈ ఆడియో సంభాషణ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వెంకటేశ్వర ప్రసాద్ బూతులు మాట్లాడటం.. దారుణంగా దూషించడం.. అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం ఆడియోలో రికార్డు అయింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సంచలనం సృష్టిస్తోంది.వెంకటేశ్వర ప్రసాద్ తన అభిమాన కథానాయకుడి మీద అడ్డగోలుగా మాటలు మాట్లాడిన నేపథ్యంలో జూనియర్ అభిమానులు ఆందోళనకు దిగారు. వెంకటేశ్వర ప్రసాద్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర ప్రసాద్ నివాసం ఎదుట ఆందోళన చేయడంతో.. పోలీసులు పరిస్థితి అదుపు తప్పకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్ ఈ వివాదంపై స్పందించారు. తాను జూనియర్ ఎన్టీఆర్ ను ఉద్దేశించి విమర్శలు చేయలేదని.. తనకు సీనియర్ ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టమని.. జూనియర్ ఎన్టీఆర్ అంటే కూడా వల్లమాలిన అభిమానమని.. అంతేతప్ప తనకు ఎటువంటి ఉద్దేశాలు లేవని వెంకటేశ్వర ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# ఇంకా డోలీ కష్టాలే...

విశాఖపట్టణం, ఆగస్టు 18,

పాలకులు మారినా గిరిజనుల తలరాతలు మారడం లేదు. డోలీ కష్టాలు తప్పడం లేదు. అనేక గ్రామాలకు నేటికీ రహదారి సౌకర్యాన్ని కల్పించకపోవడంతో గిరిజన ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు చేసినా అవి అమలులోకి రావడం లేదు. అలాగే ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు సయితం ఆచరణకు నోచుకోవడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గర్భిణుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. చివరకు ఏ మాత్రం చిన్నపాటి జ్వరం వచ్చినా సరే వారు ఆసుపత్రికి రావాలంటే అష్టకష్టాలు పడాల్సిందే. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో గర్భిణీల డోలీమోత కొనసాగుతూనే ఉంది. అల్లూరి సీతా రామరాజు మండలంలోని మారుమూ ల గ్రామాలకు చెందిన గిరిజనులు రహదారి సౌకర్యం లేక గర్భిణిలను ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే వాగులు వంకలు దాటాలి ప్రాణాల ను సైతం పణంగా పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. కొన్ని సందర్భాల్లో గర్భిణులు సమయానికి ఆస్పత్రికి చేరుకోక ప్రాణాలు కూడా కోల్పోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల గర్భిణి మహిళ పడిన కష్టాలు చెప్పలేని పరిస్థితి. చింతలపాలెం గ్రామానికి చెందిన కొర్రా జానకి నిండు గర్భిణి కావడంతో ఆమెకు పురిటి నొప్పులు అధికమయ్యా యి. దీంతో ప్రసవానికి పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలని భావించారు. కానీ చింతలపాలెం గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవ డంతో వాహనం వచ్చే పరిస్థితి లేదు. దీంతో, కుటుంబ సభ్యులు ఆమెను డోలీలో ఆస్పత్రికి తరలిం చేందుకు సిద్ధమయ్యారు. చింతలపాలెం నుంచి సుమారు కిలోమీటరు మేర డోలీపై తీసుకువచ్చారు. బూసిపుట్టు సమీపంలోకి వచ్చేసరికి పూర్తిగా



దారిలేకపోవడం, వర్షాలకు కొండవాలును ఆనుకుని వరద నీరు ప్రవహించడం తో సుమారు కిలోమీటరు మేర నిండు గర్భిణిని నడిపించాల్సి వచ్చింది. అక్కడ నుంచి కొండిభకోట వరకు నాలుగు కిలోమీటర్లు డోలీలో మోసుకువచ్చి ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డను అతి కష్టం మీద దాటించారు. అక్కడ నుంచి కొంతదూరం మోసుకు వచ్చి రేగుళ్లపాలెం మెయిన్‌రోడ్డు నుంచి ఫీడర్ అంబులెన్స్ ద్వారా ఆమెను ఆస్పత్రికి తరలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పలు మండలాలలో ని గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్నామని, ఇప్పటి కైనా పలు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధానంగా తమ గోడును వింటున్న అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు వారు మొరపెట్టుకుంటున్నారు. తమ బాధలను గుర్తించి తమకు డోలీ బాధల నుంచి తప్పించాలని వారు కోరుతున్నారు.

# ఉత్తరాంధ్ర నేతలు మౌనమే సమాధానం

కాకినాడ ఆగస్టు 18,


వైసీపీ మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత ప్రజల్లోకి వెళ్లాలన్న స్పృహ నేతలకు కొరవడిందనే చెప్పాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నేతలు అస్సలు పార్టీ ఒకటి ఉన్నట్లు వారు గమనిస్తున్నట్లు లేదు. బయటకు రావడం లేదు. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెత్తనంతో పాటు ఆధిపత్యం వహించిన నేతలు ఇప్పుడు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఇందులో మంత్రి పదవులు వెలగబెట్టిన వారు సయితం కనిపించకుండా పోయారు. వారు లేరు.. వీరు లేరు. ఉత్తరాంధ్ర నేతలంతా ఒక తాటిపైన నడుస్తున్నట్లు కనపడుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ఇచ్చిన పలు ఆందోళన కార్యక్రమాలకు కూడా వీరు దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఉత్తరాంధ్ర వైసీపీలో సీనియర్ నేతలకు కొదవలేదు. మాటలు మాట్లాడే లీడర్లకు కూడా కొరత లేదు. ఎందుకంటే తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్ప శ్రీవాణి వంటి నేతలు ఉత్తరాంధ్రలో ఉన్నారు. ఇందులో తమ్మినేని సీతారాం శాసనసభ స్పీకర్ గా వ్యవహరించారు. మిగిలిన ధర్మాన ప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్ప శ్రీవాణి మంత్రులుగా వ్యవహరించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పద్నాలుగు నెలలు గడుస్తున్నా ఈ నేతలు మాత్రం బయటకు రావడం లేదు. ఇందులో పాముల పుష్ప శ్రీవాణి అప్పుడో ఇప్పుడో కనిపించి వెళుతున్నారు తప్పించి యాక్టివ్ గా మాత్రం లేరు. మిగిలిన నేతలు మాత్రం అస్సలు సీన్ పైకి రావడమే మానేశారు. ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ గా ఉండటంతో పాటు శాసనమండలిలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండటంతో ఆయన గొంతు ఒక్కటే వినిపిస్తుంది. బొత్స పాపం.. రోజూ మీడియాతో మాట్లాడుతున్నప్పటికీ ఆయన అధికార పార్టీపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలు పెద్దగా జనంలోకి వెళ్లడం లేదు. మరో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా కొంత యాక్టివ్ గానే కనిపిస్తున్నారు. అంతే తప్పించి సీనియర్ నేతలు మాత్రం మొహం చాటేసినట్లే కనిపిస్తుంది. ధర్మాన వంటి వారు విమర్శలకు దిగితే క్షేత్రస్థాయిలోకి వెళ్లే అవకాశమున్న ఆ ఛాన్స్ ప్రసాదరావు ఇవ్వడం లేదు. ఇప్పుడే జనంలోకి వచ్చి ప్రయోజనం ఏముందని భావించారో? అనవసరంగా వివాదంలో చిక్కుకుని కేసుల్లో ఇరుక్కోవడం ఎందుకనో? కానీ ఉత్తరాంధ్ర నేతలు మాత్రం పెద్దగా యాక్టివ్ గా లేకపోవడం పార్టీలో చర్చనీయాంశమైంది

================

# క్లిక్.. క్లిక్..-నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫోటోగ్రఫీకి ఉంది. ఈ ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫోటోగ్రఫీకి శతాబ్దాల చరిత్ర ఉంది. ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం ఆగస్టు 19 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. లూయిస్ డాగ్యురే అభివృద్ధి చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్‌లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19 న ప్రపంచ స్థాయిలో జరుపుకుంటారు. ఫోటోగ్రఫీ అనేది గ్రీకు పదం నుండి వచ్చింది. ఫొటో అంటే కాంతి, గ్రాఫి అంటే తీసుకోవడం. ప్రపంచ ఫోటో దినోత్సవం, దీనిని 19 ఆగష్టు 1910న మొదటగా జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం డాగ్యురో అనే శాస్త్రవేత్త ఆవిష్కరణల నుండి ఉద్భవించింది.




ఫ్రెంచ్‌దేశానికి చెందిన లూయిస్ డాగ్యురే, జోసెఫ్ నైస్‌ఫోర్ నీప్స్ అభివృద్ధి చేసిన ఫోటోగ్రఫీ ప్రక్రియల గురించి 1839 జనవరి 9న ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ డాగ్యూరే టైప్ ప్రాసెస్‌ను అధికారికంగా ప్రకటించింది. తర్వాత కొద్దినెలలకు 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫీపై పెటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుతున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపడం ప్రారంభించింది. మనదేశంలో 1840లోనే ఫోటోగ్రఫీ కి సంబంధించిన ఆనవాళ్ళు ఉన్నాయి. మొట్ట మొదటిగా కలకత్తాలో కేలోటైపు మొదటి ఫొటోగ్రఫీ స్టూడియో స్థాపించారు. ఇదే భారతదేశంలో మొట్టమొదటి స్టూడియో. ఇప్పటికి 8 చౌరంగీరోడ్డు కల కత్తాలో నిల్చి ఉన్నది.1854లో ఫొటో గ్రాఫిక్ సొసైటీ ఆఫ్ బాంబే స్థాపించబడింది. మనదేశంలో ఇది మొట్టమొదటి ఫొటోక్లబ్బు. ఆ తర్వాత ఇది ఫోటోగ్రఫీ సొసైటీ ఆఫ్ ఇండియాగా మార్పు చెందింది. అప్పట్లో కేవలం బ్రిటీష్‌రాజు, జమిందారులకు మాత్రవే దీన్ని ఉపయోగించేవారు. 1877 నుంచి ఫోటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. జేఎన్‌టీయూలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైనార్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫొటోగ్రఫీలో శిక్షణనిస్తున్నారు. వీటిలోనే కాకుండా పలు ప్రైవేట్ శిక్షణ కేంద్రాల్లో కూడా ఫొటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. ఫొటోగ్రఫీ నాలుగేళ్ల కోర్సులో ఎనిమిది సెమిస్టర్లుంటాయి. 30 సీట్లను ప్రవేశపరీక్ష ద్వారా భర్తీ చేస్తారు.ఫ్యాషన్, పారిశ్రామిక, పర్యాటక, ట్రావెల్, జర్నల్‌లకు సంబంధించి ఫొటోగ్రఫీ, కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో కూడా శిక్షణ ఉంటుంది.ఫొటోగ్రఫీలో ఒకప్పుడు పురుషులు మాత్రమే ఉండేవారు. కానీ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా ఈ రంగంపై మక్కువ కనబరుస్తున్నారు.=

## పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# చెక్ పోస్ట్ ను ఢీకొన్న లారీ

మర్రిపాడు



నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై జిల్లా సరిహద్దు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సరిహద్దు వద్ద ఉన్న చెక్ పోస్ట్ పాయింట్ ను లారీ బలంగా ఢీకొనడంతో చెక్ పోస్టు పూర్తిగా నేలమట్టం అయింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. నంద్యాల నుంచి తడ కు వెళ్తూ జిల్లా సరిహద్దు వద్ద ప్రమాదం జరిగింది.

# విజయవాడ-హైదరాబాద్ మార్గంలో భారీ ట్రాఫిక్ జామ్

నల్గొండ

విజయవాడ–హైదరాబాద్ నేషనల్ హైవే (ఔఊ–65)పై



భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పండుగలు, వీకెండ్ సెలవులు, భారీ వర్షాలు వల్ల నగరవాసులు టూర్లకు వెళ్లడంతో తిరిగి నగరానికి వచ్చే వాహనాలతో ఒక్కసారిగా రద్దీ ఏర్పడింది. అదనంగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కూడా ట్రాఫిక్ జామ్కి కారణం. పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు గంటల తరబడి నిలిచిపోగా, పోలీసులు ట్రాఫిక్ను క్రమబద్ధీకరిస్తున్నారు.

# బీజాపూర్ లో మావోయిస్టుల బాంబు పేలుడు.. జవాన్ మృతి

బీజాపూర్ లో మావోయిస్టుల బాంబు పేలుడు.. జవాన్ మృతిఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన ఐఈడీ పేలుడులో ఒక జవాన్ ప్రాణాలు కోల్పోయాడు. మరో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. బీజాపూర్ డీఆర్జీ బృందానికి చెందిన జవాన్ దినేష్ నాగ్ ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు జవాన్లు గాయపడ్డారని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. గాయపడిన జవాన్ల పరిస్థితి ప్రమాదకరంగా లేదని, మెరుగైన చికిత్స కోసం తరలిస్తున్నట్లు చెప్పారు.

# బంజారాహిల్స్ లో గజం భూమి రూ 350

## మేయర్ విజయలక్ష్మికి కట్టబెట్టిన బీఆర్ఎస్ సర్కార్

హైదరాబాద్హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి భూదాందను కరాటే కళ్యాణి బయటపెట్టారు. బంజారాహిల్స్ పెద్దమ్మ గుడికి స్థలం కేటాయించకపోవడంతో మేయర్ భూదందా వెలుగులోకి వచ్చింది. పెద్దమ్మ గుడికి 1000 గజాలు కేటాయించలేదు కానీ 2023లో టిఆర్ఎస్ ప్రభుత్వంలో 1500 గజాలు రెగ్యులరైజ్ చేయించుకున్న ఆధారాలు కరాటే కళ్యాణి బయటపెట్టారు. రూ 350 చొప్పున గజం అంటూ గద్వాల విజయలక్ష్మి కి రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఏ అర్హత ఉందని గద్వాల విజయలక్ష్మి కి 1500 గజాల భూమిని కేటాయించారో ఆ వివరాలు బయటపెట్టాలని కరాటే కళ్యాణి డిమాండ్ చేసారు.

# స్థిరంగా అల్పపీడనం

విశాఖపట్నంవిశాఖపట్నం నగరానికి సమీపంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగుతున్నందున, మన రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతాలలో ఉరుములతో కూడిన వర్షాలు చురుగ్గా ఏర్పడతాయి. తూర్పు గోదావరి, కోనసీమ, అనకాపల్లి, విజయనగరం మరియు శ్రీకాకుళం వంటి జిల్లాల్లో మధ్యాహ్నం వరకు చిరుజల్లులు పడి, ఆ తర్వాత బలమైన ఉపరితల సంవహనం (బబితీనీనిణ బబీతీటజీఇవ ఇనీనిలవఇబితినీని) కారణంగా సాయంత్రం, రాత్రి సమయాల్లో భారీ ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయి.మరోవైపు, రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు–ప్రకాశం జిల్లాల్లో రోజంతా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తాయి. సాయంత్రం / రాత్రి వేళల్లో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని మధ్య భాగాలలో ఈరోజు వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ, రేపు ఉదయం (తెల్లవారుజాము నుండి) వర్షాలు గణనీయంగా పెరుగుతాయి.

# కార్యకర్తలకు లోకేశ్ కిక్..

కాకినాడ, ఆగస్టు 18

తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించేవారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు. 1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదుఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది. అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్నప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

# రెండు గ్రూపులు, మూడు కొట్లాటలు

అనంతపురం ఆగస్టు 18,

తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. వీధుల్లోకి ఎక్కి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే స్థాయికి వచ్చారు. రెండు గ్రూపులు, మూడు కొట్లాటలుగా మారి అనంతపురం అర్బన్ టీడీపీలో నేతలు డైరెక్ట్ ఫైట్ కు దిగారు. ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వర్గాల మధ్య బాహాబాహీ జరుగుతుంది. గతంలో కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తినా అధినాయకత్వం జోక్యంతో రాజీ కుదిరినట్లే కుదరి మళ్లీ ముదిరింది. ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గాల మధ్య మాత్రం గ్యాప్ ఇక ఎవరూ పూడ్చలేనంత లోతుకు వెళ్లిపోయిందని స్థానిక టీడీపీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో అనంతపురం అర్బన్ లో టీడీపీ వివాదానికి ఇప్పట్లో చెక్ పడే అవకాశం కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో తనకు అనంతపురం అర్బన్ సీటు దక్కుతుందని ప్రభాకర్ చౌదరి గట్టిగా భావించారు. పార్టీకి విధేయతగా ఉన్న తనను కాదని మరొకరికి సీటు దక్కే అవకాశం లేదని ఆయన భావించారు. జనసేన నుంచి తనకు థ్రెట్ ఉంటుందని ఆయన అంచనా వేశారు కానీ, సొంత పార్టీ నేతల నుంచే తన సీటు కిందకు నీరు చేరుతుందని ఎన్నికల అభ్యర్థుల ప్రకటన వరకూ ఆయన ఊహించి ఉండకపోవచ్చు. ఊహించని రీతిలో రాప్తాడుకు చెందిన దగ్గుబాటి ప్రసాద్ కు అనంతపురం అర్బన్ టీడీపీ టిక్కెట్ లభించింది. అయితే అధినాయకత్వం ఆదేశం మేరకు లోపల అసంతృప్తి ఉన్నప్పటికీ ప్రభాకర్ చౌదరి ప్రసాద్ గెలుపునకు తన వంతు ప్రయత్నం చేశారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గుబాటి ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే వర్గాన్ని దూరంగా పెట్టడం ప్రారంభించారు. తన వర్గాన్ని ప్రోత్సహిస్తూ అన్ని విషయాల్లో వారికి అండగా ఉంటున్నారు. ఇసుక, మద్యం వంటి కాంట్రాక్టుల్లోనూ ప్రభాకర్ చౌదరి వర్గానికి అన్యాయం జరిగిందని అంటున్నారు. దీంతో రెండు వర్గాలు గత పదమూడు నెలల నుంచి పోరు జరుగుతూనే ఉంది. పోలీసుల వద్దకు కూడా కిడ్నాప్ పంచాయతీ చేరింది. కానీ అధినాయకత్వం జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగింది. ఇరువురి నేతల మధ్య ఆధిపత్య పోరు అర్బన్ పార్టీ రెండుగా చీలిపోయిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. కొట్టుకోవడం ఒక్కటే తప్పించి సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఇంకా ఎక్కడెక్కడున్నారో? జూనియర్ ఎన్టీఆర్ మూవీపైన... ఇక ఇటీవల స్థల వివాదంలో కూడా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. గత వారం రోజుల నుంచి సోషల్ మీడియాలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వర్గాల మధ్య డైలాగ్ వార్ నడుస్తుంది. అయితే తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సినిమా కూడా దీనికి తోడయింది. వార్ 2 సినిమా విడుదలయిన సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తూ టీడీపీ యువత కు చెందిన నేత ధనుంజయ్ నాయుడితో మాట్లాడిన తీరును ప్రభాకర్ చౌదరి వర్గీయులు వైరల్ చేశారు. ఇది ప్రత్యర్థుల పనేనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చెబుతున్నారు. మరొకవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. మొత్తం మీద తమ్ముళ్ల జోరుతో అనంత పోరు పార్టీకి తలనొప్పిగా మారింది.

# స్థలంలో ఇళ్లు కట్టకపోతే తిరిగి ఇచ్చేయండి

## గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ

నెల్లూరు ఆగస్టు 18,

ఏపీలో వారందరికీ బ్యాడ్ న్యూస్.. డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పట్టాలు పొందిన తర్వాత అందులో ఇంటి నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం లబ్ధిదారులకు అడ్వాన్సులు కూడా అందించింది. అయితే అడ్వాన్స్ పొందిన తర్వాత కూడా కొంతమంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పనులు ప్రారంభించాలని.. కుదరకపోతే డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని నోటీసులు ఇస్తోంది.ఏపీలో ఇంటి నిర్మాణాల కోసం ఇళ్ల పట్టాలు పొంది.. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి అడ్వాన్సులు పొందిన లబ్ధిదారులకు అధికారులు షాక్ ఇస్తున్నారు. వీలైతే ఇంటి నిర్మాణం చేపట్టాలని.. లేకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ నగదు తిరిగి చెల్లించాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు ఇంటి నిర్మాణం కోసం పట్టాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన స్థలాలలో వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రజలకు ఒక్కో ఇంటికి రూ.10 వేలు నుంచి రూ.20 వేలు వరకూ అడ్వాన్స్ రూపంలో అందించారు. అయితే ప్రభుత్వం పట్టాలు అందించినచోట కొంతమంది ఇంటి నిర్మాణాలు చేపట్టలేదు. స్థలం నచ్చకో లేదా ప్రభుత్వ సాయం తక్కువగా ఉందనే కారణంతోనో తెలియదు కానీ.. కొన్నిచోట్ల ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టలేదు.మరోవైపు ప్రస్తుత ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీ సామాజికవర్గాల లబ్ధిదారులకు అదనపు సాయం రూపంలో రూ.50 వేలు చెల్లిస్తోంది. అలాగే ఎస్టీ సామాజికవర్గాల వారికి రూ.75 వేలు చొప్పున అందిస్తున్నారు. ఈ సాయం పొందిన తర్వాత కొంతమంది ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా.. మరికొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారిలో కదలిక తెచ్చేందుకు.. అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించాలని.. అలా వీలు కాకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ తిరిగి చెల్లించాలని నోటీసులు ఇస్తున్న పరిస్థితి.వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించి.. ఆ తర్వాత వాటిని నిలిపివేసిన కుటుంబాలకు.. తిరిగి ఇల్లు కట్టుకునేందుకు ఏపీ ప్రభుత్వం అడ్వాన్సులు అందించింది. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అలాంటి వారికి అడ్వాన్సులు అందించారు. అయినప్పటికీ కొంతమంది పనులు ప్రారంభించకపోవటంతో ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నారు.పేదలకు పక్కా ఇళ్లు ఉండాలనేది ప్రభుత్వం ఉద్దేశమన్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు.. అడ్వాన్సులు తీసుకున్న తర్వాత కూడా ఇంటి నిర్మాణాలు చేపట్టని వారికి నోటీసులు ఇస్తున్నామన్నారు. నోటీసులు అందజేసి పనులు చేపట్టాలని సూచిస్తున్నట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారులు చెప్తున్నారు. ఒక వేళ.. అప్పటికీ ఇంటి నిర్మాణానికి ముందుకు రాకపోతే అలాంటి వారి నుంచి అడ్వాన్స్ నగదు రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు

# బహుజనులకు పోరాటస్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

మంథని ప్ర

బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నవాబులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంథనిలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ 375ఏండ్ల క్రితమే సర్థార్ సర్వాయిపాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాసాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని ఆయన వివరించారు. దేశంలో మహనీయుల చరిత్రను తెలియనీయకుండా కప్పి పుచ్చే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని మనం ఆలోచన చేస్తే అర్థం అవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం మూలంగానే అనేక మంది మహనీయులు వెలుగులోకి వచ్చారని అన్నారు. చాకలి ఐలమ్మ, కొమురంభీం, దొడ్డికొమురయ్య, సర్వాయి పాపన్నలాంటి మహనీయులను స్మరించుకోవడానికి ఉద్యమమే కారణం అన్నారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణాన్ని ఏలా సాధించుకున్నామో అదే స్ఫూర్తితో గోల్కొండ ఖిల్లాను సర్వాయి పాపన్న ఏలాడన్నాడు. సర్వాయి పాపన్న వారసుడిగా మంథనిలో తాను బహుజనుల కోసమే ఆరాటపడుతున్నానని, సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తాను మహనీయుల స్ఫూర్తితో ఎమ్మెల్యే అయి రాజులుగా చెలామణి అవుతున్న ఒక కుటుంబ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న ఈ సమాజాన్ని మెల్కొల్పాలని తపన పడుతున్నానని అన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో రాజ్యాంగం అర్థం కాకపోవడం, మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగా కేవలం నాలుగేండ్ల మూడు నెలల్లోనే అధికారం కోల్పోయామన్నారు. ఇక్కడ మహనీయుల చరిత్రను తెలియకుండా చేస్తున్నారని, కేంద్రంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతుంటే ఇక్కడ మాత్రం రాజ్యాంగం ముట్టుకోవడం లేదన్నారు. రాజ్యాంగం అర్థం అయితే ఆ కుటుంబం పాలన సాగదనే ఆలోచనలో ఉన్నారని, అసలు రాజ్యాంగం వచ్చేందే బహుజనుల కోసమని, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసమని ఆయన వివరించారు. రాజ్యాంగం లేకపోవడం, స్వాతంత్ర్యం రాకపోవడం మూలంగానే ఆనాడు సర్వాయి పాపన్న ఏడు నెలలే పాలన చేశారన్నారు. ఆతర్వాత ఆయనను ఎలా చంపేశారో అదే రీతిలో తనను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. మహనీయుల చరిత్ర కంటే మా కుటుంబం చరిత్రపైనే చర్చ జరుగాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని, ఈ క్రమంలో తాను మహనీయుల వారసుడిగా ముందుకు వెళ్తేంటే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. నాలుగేండ్లు కాదని నలుబై ఏండ్లు అధికారంలో ఉండే దిశగా బహుజనులంతా ఆలోచన చేయాలన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వందశాతం ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎక్కేటి అనంతరెడ్డి,యెగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, వేల్పుల గట్టయ్య, కనవేన శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్, ఆసిఫ్ ఖాన్ పుప్పాల తిరుపతి, మంతెన లక్ష్మణ్, రవీందర్, జావేద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న కు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 375 జయంతి వేడుకలు

కరీంనగర్పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్ , గుడిసెల రమేష్ లు పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అలుగునూర్ లోని నిర్వహించిన 375వ జయంతి ఉత్సవాల సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నరు పాపన్న పోరాట స్ఫూర్తిని కొనియాడారు. 17వ శతాబ్దంలో బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రజలపై జరిగే అనిచేత కు,దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు అని అన్నారు.

# మరో ఎమ్మెల్యే రాసలీలలు...

శ్రీకాకుళం, ఆగస్టు 18,

అనేక ఇబ్బందులు ఎదుర్కొని.. అనేక కష్టాలను తట్టుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి సొంత పార్టీ ఎమ్మెల్యేలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ మధ్య సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వంటి వారి ఉదంతాలు మర్చిపోకముందే.. మరో ఎమ్మెల్యే పై వైసీపీ బాంబు పేల్చింది. ఇదీ ఎమ్మెల్యే గారి అసలు రూపం అంటూ సంచలన విషయాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆముదాలవలస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసిన కూన రవికుమార్ విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.. అయితే ఇటీవల కాలంలో ఆ నియోజకవర్గంలో ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి తరచుగా బదిలీలు అవుతున్నాయి. అందులో మహిళలు అధికంగా ఉండడం విశేషం. అయితే దీని వెనుక అసలు కారణం ఇదీ అని ఫ్యాన్ పార్టీ సోషల్ మీడియా విభాగం ఒక సంచలన విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. కూన రవికుమార్ అర్ధరాత్రి పూట మహిళలకు కాల్ చేస్తున్నారట. కాన్ఫరెన్స్ పెట్టిస్తున్నారట. ఈ వ్యవహారం మొత్తాన్ని టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న ఎమ్మెల్యే అనుచరుడు, కంప్యూటర్ ఆపరేటర్ దీనా పర్యవేక్షిస్తున్నారట.. రాత్రి అయితే చాలు ఎమ్మెల్యే కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు కాల్స్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారట. మాట వినకపోతే బదిలీ చేస్తా నంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారట..కూన రవికుమార్ కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్నారని వైసిపి ఆరోపిస్తోంది.. కేజీబీవీ ప్రిన్సిపల్ కు అర్ధరాత్రి పూట ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారట. పక్కలోకి వస్తావా.. బదిలీ చేయించాలా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రచారం చేస్తోంది. మరోవైపు టిడిపి సోషల్ మీడియా విభాగం కూడా అలర్ట్ అయిపోయింది. వైసిపి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతోంది. గతంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గోరంట్ల మాధవ్, ఇంకా కొంతమంది ప్రజాప్రతినిధులు చేసిన వ్యవహారాలు మర్చిపోయారా.. మీ హయాంలో జరిగింది కాబట్టి.. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా జరుగుతుందని అనుకుంటున్నారా.. అంటూ కౌంటర్ ఇస్తోంది. మొత్తానికి అటు వైసిపి.. ఇటు టిడిపి సోషల్ మీడియా విభాగాల పోటాపోటీ యుద్ధం వల్ల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక్కసారిగా వార్తల్లో వ్యక్తయిపోయారు.

# ములుగు జిల్లాలో కుండ పోత వర్షం...

## పొంగుతున్న వాగులు వంకలు పాలెం ప్రాజెక్టు జలకళ

ములుగు ములుగు జిల్లా ఏటూరు నాగారం, మంగపేట, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలం లో భారీ వర్షం కురుస్తుంది.మంగపేట మండలం లోని భద్రాచలం జాతీయ రహదారిపై భారీ వరద నీరు ప్రవహిస్తుంది.రైతు వేదిక వద్ద ప్రధాన రహదారు పై వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మంగపేట ,రామనక్క పేట ,పొదుమూరు గ్రామాల్లో వర్షపు నీరు ఇండ్లల్లో చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వెంకటాపురం మండలము లో భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. కంకల వాగు పొంగిపొర్లడం తో మల్లాపురం,కర్రి వాగు గుంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.తిప్పాపురం, పెంక వాగు పొంగిపొర్లడంతో కలిపాక ముత్తారం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏటూరు నాగారం మండలం లోని రామన్న గూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి క్రమంగా పెరుగుతుంది.ప్రస్తుతం గోదావరి నీటి మట్టం 13.50 మీటర్లు చేరుకుంది.గత 3 గంటలు గా ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించింది.

# మంచిర్యాలలో భారీ వర్షం

మంచిర్యాల

మంచిర్యాల జిల్లా లో సోమవారం తెల్లవారుజామున నుండి భారీ వర్షం కురిసింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా జనజీవనం అస్తవ్యస్తం అయింది. చెరువులు, వాగుల్లో భారీగా వరద నీరు చేరుతోంది. జిల్లా కేంద్రంలోని హమలివాడ, సుర్యనగర్, తిలక్ నగర్ లో పలు ప్రాంతలు చెరువులను తలపిస్తున్నాయి. రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. బైపాస్ రోడ్డు నుంచి రంగంపేట కు మధ్య కాజ్ వే పై నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయ మార్గాల ద్వార ప్రజలు గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. భారి వర్షం కారణంగా కొన్ని విద్య సంస్థలు సెలవు ప్రకటించాయి.

# గోఖలే నగర్ ఘటనపై కేటీఆర్గ్భ్రాంతి

హైదరాబాద్

హైదరాబాద్ రామంతపూర్ గోఖలే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్రగ్భ్రాంతికి గురయ్యానని బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ఊరేగింపులో విద్యుత్ షాక్తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డి లు మరణించడం హృదయ విదారకమని అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# యూరియాను వెంటనే విడుదల చేయాలని ఎంపిల నిరసన

న్యూ డిల్లీ, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పార్లమెంట్ హౌస్ బైట తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పోరిక బలరాం నాయక్ , మల్లు రవి ,చామల కిరణ్ కుమార్ రెడ్డి ,గడ్డం వంశీ కృష్ణ నిరసన తెలియచేసారు.అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతులకు యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని అన్నారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్రమంత్రి జేపీ నడ్డా ని కలిసి విన్నవించినా, యూరియా కొరతను తీర్చలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు పార్లమెంట్లో వాయిదా తీర్మానం ఇవ్వడంతో పాటు, మకర్ ద్వార్ వద్ద నిరసన తెలపనున్నాము అని తెలిపారు. రైతుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పోరాడుతుంది. రైతులకు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు...

# రామంతాపూర్ ఘటన లో మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా

హైదరాబాద్:

రామంతాపూర్ ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు ప్రకటించింది. . గాయపడ్డవారి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది.. ఈ ఘటన చాలా బాధాకరమని మంత్రి శ్రీధర్బాబు అన్నారు.

# డిజిటల్ విద్యాభోధనకు ఆర్థిక సాయం

గుంటూరు ఆగస్టు 18

భిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల కోసం ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ కీలక చర్యలు తీసుకుంటోంది. విభిన్న ప్రతిభావంతులకు డిజిటల్ విద్యా బోధనతో పాటుగా వారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నారు. సర్వే ద్వారా విభిన్న ప్రతిభావంతులను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుతున్నారు. అనంతరం స్కూలుకు వచ్చేందుకు రవాణా భత్యం చెల్లిస్తున్నారు. సహాయకులను ఏర్పాటు చేసుకుంటే సహాయకులకు కూడా భత్యం చెల్లిస్తున్నారు.దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతూ ఉంటాయి. వారి సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుంటాయి. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వారికి చదువు నేర్పడంతో పాటు భవిష్యత్తుకు బాటలు వేసేలా కీలక చర్యలు తీసుకుంటోంది. విభిన్న ప్రతిభావంతులను సాధారణ పాఠశాలల్లో చేర్పించడంతో పాటుగా.. వారికి ట్యాబ్ల ద్వారా బోధన అందిస్తున్నారు. ఈ ట్యాబ్లో 33 రకాల యాప్ల సాయంతో డిజిటల్ విద్యా బోధన చేస్తోంది. అలాగే ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలో తొలిసారిగా ఏపీలోని పట్టణాల్లో 125 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.మరోవైపు విభిన్న ప్రతిభావంతులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు. సర్వేలో గుర్తించిన అనంతరం వారిని సమీపంలోని గవర్నమెంట్ స్కూళ్లల్లో నమోదు చేస్తున్నారు. అలాగే ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీలను భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకున్న ఉపాధ్యాయులతో వారికి విద్యాబోధన చేయిస్తున్నారు. ఇక స్కూలుకు కూడా రాలేని చిన్నారుల కోసం ప్రతి శనివారం ఇంటి వద్దనే బోధన చేస్తున్నారు. అలాగే దివ్యాంగులైన విద్యార్థులకు రవాణా భత్యం కింద నెలకు రూ.600 అందిస్తోంది ప్రభుత్వం. బాలికలైతే మరో 200 రూపాయలు అదనంగా రవాణా భత్యం చెల్లిస్తున్నారు. సొంతంగా స్కూలుకు రాలేని దివ్యాంగ విద్యార్థులు సహాయకులను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు సహాయకుల భత్యం కూడా అందిస్తున్నారు. అలాంటి వారికి నెలకు రూ.600 చొప్పున చెల్లిస్తున్నారు.మరోవైపు విభిన్న ప్రతిభావంతులు , ప్రత్యేక అవసరాలు గల పిల్లల చదువును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు చెప్తున్నారు. పాఠశాలల్లో వీరి ప్రవేశాలు పెంచేందుకు, ఆర్థిక చేయూత కూడా అందిస్తున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. సాధారణ పిల్లలతో పోల్చితే వీరు ఎందులోనూ తీసిపోరంటున్న అధికారులు.. ఆ నమ్మకం వారిలో కలిగించి, వారి సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్తున్నారు.

# పెరిగిన రిజిస్ట్రేషన్ల ఆదాయం

విజయవాడ ఆగస్టు 18,

ఏపీలో రియల్ ఎస్టేట్కు మంచి రోజులు వస్తున్నాయి. గత కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పెరిగిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం.. రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందని చెప్పడానికి సంకేతంగా చెప్తున్నారు. అమరావతితో పాటుగా ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు చేపడుతున్న ప్రాంతాల్లోనూ భూలావాదేవీలు పెరుగుతున్నాయని.. భూముల ధరలు పెరుగుతున్నాయని చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. కొన్నేళ్లుగా ఏపీలో స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం కార్యకలాపాలు క్రమంగా పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారని.. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా భూ లావాదేవీలు పెరిగాయని చెప్తున్నారు. అలాగే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరగటం కూడా ఏపీలో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందనడానికి సంకేతాలని వెల్లడిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంతో పోలిస్తే.. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏపీలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 46 శాతం పెరిగిందని లెక్కలు చెప్తున్నాయి. ఇక వృద్ధి రేటు కూడా 39 శాతంగా ఉందని.. రియల్ ఎస్టేట్ రంగం రికవరీ చెందిందనడానికి ఇదో సంకేతమని మార్కెట్ నిపుణులు చెప్తున్నారు.అమరావతిలో సుమారుగా 50 వేల కోట్ల విలువైన పనులు మొదలు కావటంతో అమరావతి నిర్మాణంపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగిందని తెలుస్తోంది. దీంతో అప్పటి వరకూ వేచి చూసే ధోరణిలో ఉన్న పెట్టుబడిదారులు.. రాజధానిపై ఆసక్తి చూపటం మొదలుపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం డేటాను విశ్లేషిస్తే..కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలలో భూలావాదేవీలు అధికంగా జరిగాయి. అలాగే ఆదాయం కూడా ఈ ప్రాంతాల నుంచి ఎక్కువగా సమకూరింది. దీంతో ఏపీలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అమరావతి నడిపిస్తోందనే విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో అమరావతితో పాటుగా.. ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి.మరోవైపు 2024 ఎన్నికల ఫలితాల తర్వాత అమరావతిలో భూముల ధరలు అమాంతం పెరిగాయని రియల్టర్లు చెప్తున్నారు. రేట్లు పెరగటంతో లావాదేవీలు తగ్గిపోయాయని వివరిస్తున్నారు. అయితే అమరావతిలో భూముల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. డెవలపర్లు, ఇన్వెస్టర్లు.. అందుబాటులో రేట్లు ఉండి, భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉండే ప్రాంతాలను అన్వేషిస్తున్నారని చెప్తున్నారు. అమరావతి మాత్రమే కాకుండా గుంటూరు, నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు వంటి ప్రాంతాలలోనూ భూలావాదేవీలు పెరిగినట్లు చెప్తున్నారు.ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు ప్రకటించిన ప్రాంతాల్లోనూ భూములకు డిమాండ్ పెరిగిందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. అలాంటి గ్రామీణ ప్రాంతాలు అయినప్పటికీ కొనుగోలుదారులు ముందుకు వస్తున్నారని వెల్లడిస్తున్నాయి. మరోవైపు లేఅవుట్లు, భవనాలకు సంబంధించిన అనుమతుల విషయంలో ప్రభుత్వం నిబంధనలను సడలించడం కూడా రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తోందని కొంతమంది రియల్టర్లు చెప్తున్నారు. ఇక నాలా కన్వర్షన్ ఫీజులను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే లావాదేవీలు మరింత పెరిగే అవకాశం ఉ oదని అంచనా వేస్తున్నారు.

# బనకచర్ల వాటర్ ఫైట్...

హైదరాబాద్, ఆగస్టు 18,

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ బనకచర్ల ప్రస్తావన వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. తమ పాత వాదనలని వినిపించారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చంద్రబాబు పునరుద్ఘాటించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. నీటి వాటా హక్కులపై రాజీలేదని తేల్చి చెప్పారు. కొద్ది రోజుల కిందట బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని తెరపైకి తెచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. కృష్ణా, గోదావరి మిగులు జలాలను సముద్రంలోకి వృధా పోకుండా.. బనకచర్ల ప్రాజెక్టుకు తరలిస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని.. తప్పకుండా ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. అది మొదలు రచ్చ రచ్చగా మారుతోంది. అయితే తెలంగాణలో ఇది రాజకీయ వివాదానికి దారితీసింది.ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ సీఎం రేవంత్ కు మంచి సంబంధాలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఈ ప్రాజెక్టు ప్రస్తావన తీసుకొచ్చేసరికి తెలంగాణలో రేవంత్ ప్రత్యర్థులు ఆరోపణలు చేయడం ప్రారంభించారు. రేవంత్ సహకారంతోనే చంద్రబాబు ఆ ప్రాజెక్టు ఆలోచన తెరపైకి తెచ్చారని ఆరోపించారు. రాజకీయంగా ఇబ్బందుల్లో ఉన్న బిఆర్ఎస్ ఈ అంశాన్ని తీసుకొని గొంతు ఎత్తడం ప్రారంభించింది. అయితే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో అనేక రకాల అంశాలను తెరపైకి తెచ్చారు. తాము ఒప్పుకోమని కూడా చెప్పుకొచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం సైతం ఈ ప్రాజెక్టు విషయంలో నిస్సహాయత వ్యక్తం చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులను నిరాకరించింది. అయితే కేవలం తెలంగాణ నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకుంది. అప్పటినుంచి ఈ అంశం విషయంలో ఇరు రాష్ట్రాలు సైలెంట్ గా ఉన్నాయి.అయితే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రసంగాలు చేశారు. ఈ క్రమంలోనే బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని మరోసారి గుర్తు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎవరు అభ్యంతరం చెప్పాల్సిన పనిలేదని.. సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటామని తేల్చి చెప్పారు. ఎక్కువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలను భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటాం అంటే అభ్యంతరమేంటి అని చంద్రబాబు ప్రశ్నించారు. వరదను భరించాలి కానీ.. ఆ నీటిని వాడుకోవద్దా? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో చంద్రబాబు కామెంట్స్ వైరల్ అయ్యాయి.మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ అంశంపై వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల విషయంలో ఏపీ వాదనపై కౌంటర్ ఇచ్చారు. నదుల్లో నీటి వాటా హక్కు పై రాజీలేదని తేల్చి చెప్పారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా దక్కించుకుంటాం అన్నారు. మన అవసరాలు తీరాక మాత్రమే మిగతా రాష్ట్రాలకు నీరు అందిస్తామని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. ఇప్పటికే బనకచర్లపై ఇరు రాష్ట్రాల మధ్య వివాదం పతాక స్థాయికి చేరుకున్న తరుణంలో.. ముఖ్యమంత్రులు తమ పంతాన్ని మరోసారి ప్రదర్శించడం విశేషం.

# ఘనంగా ఓం నగర్ కమ్యూనిటీ హాల్ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభోత్సవం

హైదరాబాద్

యకుత్ పురా కుర్మగుడ డివిజన్ లోని ఓం నగర్ కమ్యూనిటీ హాల్ లో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత బస్తి లోని హిందు బస్తీలలో ఎంఐఎం పార్టీ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు. అతి కష్టం మీద జీహెచ్ఎంసి అధికారాలను సహాయ సహకారాలతో 10 లక్షల బడ్జెట్ తో ఓఎం జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ ఎం ఐ ఎం నాయకులు తవే చేసామంటూ బోర్డులు ఏర్పాటు చేయడం దారుణమన్నారు. అందులో ప్రజా ప్రతినిధుల పేర్లు కాకుండా ఎం ఐ ఎం నాయకుల పేర్లు వేయడం ప్రజాస్వామ్యానికి కునిన్నారు.

# నాయుడుపాలెం సమీపం లో ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి

నెల్లూరు

కొడవలూరు మండలం నాయుడుపాలెం వద్ద జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పంచర్ అయ్యి ఆగి ఉన్న టిప్పర్ ను టాటా ఏ స్ వాహనం ఢీకొట్టింది. చెన్నై నుండి కావలికి పెళ్లికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది.వ్యాన్ లో ముందు కూర్చున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తులు మాధవరావు, (52) ఎస్.కె హుస్సేన్ (48) చెన్నై వాసులుగా గుర్తింపు. ప్రమాద సమయంలో వాహనంలో ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నారు. మిగతా 6 మందిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జి జి హెచ్ కు తరలించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# అతిభారీ వర్ష సూచనతో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మంత్రి సీతక్క

హైదరాబాద్

ములుగు మహబూబాబాద్ , జిల్లాలో అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం సూచించిన నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. మంగపేట , ఏటూరు నాగారం తాడ్వాయి లో భారీ వర్షాలు వర్షాలు కురిసాయి. భారీ వర్షాలు పడుతున్న సందర్భంలో ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలి. సహాయక చర్యల కోసం ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేశాం. వాగులు , వంకల ప్రవాహం ఎక్కువగా ఉంటే బయటకు రాకండి . భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు స్వీయ రక్షణలో ఉండాలని అన్నారు.

# అధికారులు అప్రమత్తంగా వుండాలి

విజయవాడభారీ వర్షాల నేపథ్యంలో ప్రబలే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.. అధికారులకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు డయేరియా, జాండీస్, టైఫాయిడ్, మలేరియా డెంగ్యూ, చికున్ గునియా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ప్రతి జిల్లా ఎపిడెమిక్ టీమ్స్, రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశాలిచ్చారు.

# చేనేత ఉత్పత్తులపై జిఎస్టీని తొలగించాలి

## చేనేత ఉత్పత్తులపై 5 శాతం జిఎస్టి విధించడంతో చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి, వినియోగం తగ్గుతుంది:మంత్రి తుమ్మల

హైదరాబాద్చేనేత ఉత్పత్తులపై వెంటనే జిఎస్టీని తొలగించాలని ప్రధాని, కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రికి రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాసారు.తెలంగాణ రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్రం విధించిన 5 శాతం జిఎస్టీ వలన ప్రస్తుతం చేనేత రంగం తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోందని మంత్రి తెలిపారు. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పించే ఈ రంగం, గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారం అవుతున్నదన్నారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ కాటన్ మరియు పట్టు చీరలు, నారాయణపేట కాటన్ మరియు పట్టు చీరలు,సిద్దిపేట గొల్ల భామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వీటిలో ఆరు ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదు అయ్యాయని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తున్నారని చెప్పారు.

అయితే, ముడి సరుకుల ధరలు పెరగడం, పవర్లూమ్ ఉ మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారుచేయడంతో, మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారుచేసే నేత కార్మికులకు గిరాకి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు 5% జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుందని, కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోందని ఆయన తెలిపారు. జీఎస్టీ కారణంగా నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్ళాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు మరియు ఉత్పత్తిదారుల సంఘాలు మరియు కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, చేనేత కార్మికుల ప్రయోజనాలను కాపాడటానికి, వారి నిరంతరం ఉపాధి కల్పించడానికి మరియు భారతీయ చేనేతకళా వారసత్వాన్ని భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై పన్ను మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.

# సేంద్రీయ వ్యవసాయం చేస్తే మరో 4 వేలు అదనం

అదిలాబాద్, ఆగస్టు 18,

రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెట్టబడి సాయంగా వివిధ రకాల పథకాల ద్వారా డబ్బులను అందిస్తున్నాయి. అంతే కాకుండా.. పంట నష్టం జరిగితే పరిహారం.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోతే.. బీమాను కల్పిస్తున్నారు. అయితే వ్యవసాయం పంటలకు చీడ పీడల నుంచి రక్షణకు ఎక్కువగా కెమికల్స్ ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా కాకుండా.. రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టానికి పరిహారం, బీమా వంటి పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ.. రైతులు పంటలను తెగుళ్లు, చీడపీడల నుంచి రక్షించుకోవడానికి ఎక్కువగా రసాయన ఎరువులను వాడుతున్నారు. ఈ రసాయనాల వల్ల నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వాలు రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎకరానికి రూ. 4,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. వీటితో పాటు.. తెలంగాణ రైతులకు రైతు భరోసా, రైతు బీమా? లాంటివి కూడా వర్తించనున్నాయి. ఈ పథకం గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకాన్ని తెలంగాణలో జిల్లాల వారీగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కో జిల్లాలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్‌లో రెండు నుంచి మూడు గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. ఒక్కో క్లస్టర్‌లో కనీసం 125 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులకు సహాయం చేయడానికి, ఒక్కో క్లస్టర్ నుంచి ఇద్దరు రైతులను 'కృషి సఖీలు' లేదా 'క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్'గా ఎంపిక చేస్తున్నారు. వీరికి నెలకు రూ. 5,000 వేతనం ఇవ్వనున్నారు. వీరికి శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనీలు ఉంటారు. ఈ సంవత్సరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 9,250 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పథకం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది, సాగు ఖర్చులు కూడా తగ్గుతాయి. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం జాతీయ బ్రాండ్ కల్పించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. జిల్లాల్లోని పరిశోధనా కేంద్రాలలో నమూనా క్షేత్రాలు ఏర్పాటు చేసి, రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు. హన్మకొండ జిల్లాలో కూడా ఈ పథకం వేగవంతంగా అమలవుతోంది. జిల్లాలోని పలు గ్రామాలలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, రైతులకు శిక్షణ ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది.వ్యవసాయానికి అవసరమైన బయో ఎరువులు, జీవ రసాయనాలు అందుబాటులో ఉంచడానికి ప్రతి క్లస్టర్‌కు మూడు బయో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుంది. ఈ కేంద్రాలను రైతు సంఘాలు లేదా సహకార సంఘాలు నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 49 బయో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం వల్ల రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల వారీగా వివరాలు..

ఆదిలాబాద్ జిల్లాలో 20 క్లస్టర్లను గుర్తించారు. ఈ క్లస్టర్లలో 2,500 ఎకరాల భూమిలో 2,500 మంది రైతులు సాగు పనులు చేపట్టనున్నారు. పక్కనే ఉన్న మంచిర్యాల జిల్లాలో 15 క్లస్టర్ల ద్వారా 1,875 ఎకరాల్లో 1,875 మంది రైతులు పంటలు పండించనున్నారు. అదేవిధంగా.. కుమురంభీం జిల్లాలో అత్యధికంగా 24 క్లస్టర్లలో, 3,000 ఎకరాల్లో 3,000 మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగం కానున్నారు. నిర్మల్ జిల్లాలో కూడా 15 క్లస్టర్లను ఏర్పాటు చేసి, 1,875 ఎకరాలలో 1,875 మంది రైతులకు ఈ అవకాశం కల్పించారు.

=================

# ప్రకాశం బ్యారేజ్ కు భారీగా పెరుగుతున్న వరద

విజవాడప్రకాశం బ్యారేజ్ కు వరద తాకిడి పెరుగుతోంది. దాంతో అధికారుల మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసారు. 70 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేసారు. ప్రస్తుతం 2.84 లక్షల క్యూసెక్కుల ఔట్ఫ్లో రేపటి లోగా 3.97 లక్షల క్యూసెక్కులకు అవకాశం పెరిగే అవకాశం వుంది. 20వ తేదీకి 7లక్షలకు చేరే అవకాశం ఉంది అని చెప్తున్నారు ప్రజలు, మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్యయత్నం

పల్నాడు నరసరావుపేటలో ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్యయత్నం చేసాడు. రెయిన్ బో స్కూల్ డైరెక్టర్ బషీర్ ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్కూల్ లీజు అగ్రిమెంట్ విషయంలో కొన్ని రోజులుగా టీడీపీ నేతలు వాసిరెడ్డి రవి,రామూర్తి వేధిస్తున్నారని రెయిన్ బో స్కూల్ డైరెక్టర్ బషీర్ భార్య హేమలత ఆరోపించింది. టీడీపీ నేతల వేధింపులు భరించలేక ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బషీర్ ఆరోపించాడు. బషీర్ పరిస్థితి విషమంగా ఉండటంతో నరసరావుపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. లీజు అగ్రిమెంట్ ముగిసినా స్కూల్ ఖాళీ చేయడం లేదని టీడీపీ నేతలు వాదన.

# పిల్లల్ని కననున్న రోబోట్స్...

బీజింగ్, ఆగస్టు 18

సాంకేతిక విప్లవం మనిషిని సోమరిని చేస్తోంది. అవసరమైన ఆవిష్కరణలతోపాటు అవసరం లేని ఆవిష్కరణలూ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి మనిషిని లేజీగా చేస్తున్నాయి. కనీస పనులు కూడా చేసుకోకపోవడంతో చాలా మంది శారీరక వ్యాయామం లేక రోగాల బారిన పడుతున్నారు. ఒకవైపు ఒంటికి శ్రమ ఉండాలని ఉదయం, సాయంత్రం మైదానాల్లో కసరత్తు చేస్తున్నారు. జిమ్ముల్లో కొవ్వు కరగదీసుకుంటున్నారు. మరోవైపు ఇంటి పనులకు యంత్రాలను సమకూర్చుకుంటున్నారు. అమ్మతనం అనేది స్త్రీకి గొప్ప వరం. ప్రతీ మహిళ మాతృత?వం కోసం ఎదురు చూస్తుంది. కానీ పెరుగుతున్న టెక్నాలజీ, గ్లామర్ మోజు ఇప్పుడు అమ్మతనాన్ని అంగడి వస్తువును చేసింది. ఇప్పటికే అద్దె గర్భాల్లో పిల్లలను పెంచుతున్నారు. ఇక ఇప్పుడు చైనా దీనికి సాంకేతికతను జోడించింది. మరో అద్భుతమైన ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. కృత్రిమ గర్భంతో పిల్లలను జన్మనిచ్చే రోబోను అభివృద్ధి చేస్తూ, సంప్రదాయ గర్భధారణ పద్ధతులకు ప్రత్యామ్నాయాన్ని అందించే దిశగా అడుగులు వేస్తోంది. సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డా. జాంగ్ కిఫెంగ్ నేతృత్వంలో ఈ పరిశోధన కొనసాగుతోంది. 2026 నాటికి ఈ రోబో ప్రోటోటైప్ సిద్ధం కానుంది. దీని ధర సుమారు రూ.12.96 లక్షలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ రోబో కీలక భాగం కృత్రిమ గర్భం, ఇది సహజ గర్భధారణ ప్రక్రియను అనుకరిస్తుంది. ఈ రోబోలో అమ్నియోటిక్ ఫ్లూయిడ్‌ను పోలిన కృత్రిమ ద్రవంతో నిండిన గర్భాశయం ఉంటుంది. శిశువు అభివృద్ధికి అవసరమైన పోషకాలను ఒక ట్యూబ్ ద్వారా సరఫరా చేస్తారు. ఈ సాంకేతికత సంప్రదాయ ఇన్‌క్యుబేటర్లకు భిన్నంగా, గర్భం దాల్చినప్పటి నుంచి శిశు జననం వరకు పూర్తి ప్రక్రియను నిర్వహిస్తుంది. ఈ సాంకేతికత జంతు పరీక్షలలో విజయవంతమైన ఫలితాలను చూపించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు దీనిని హ్యూమనాయిడ్ రోబోలో అనుసంధానించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇనుములో హృదయము మొలిచెనే అని ఓ సినీకవి రాసినట్లుగా.. ఇనుములో ఇప్పుడు శిశువు ప్రాణం పోసుకోబోతోంది. ఈ రోబో ఆవిష్కరణ వైద్య, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలదు. సంతానలేమి సమస్యలతో బాధపడే జంటలకు ఇది కొత్త ఆశాకిరణంగా మారవచ్చు. సంప్రదాయ గర్భధారణ భారాన్ని తప్పించుకోవాలనుకునే యువతకు ఈ సాంకేతికత ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడవచ్చు. అయితే, ఈ సాంకేతికత సామాజిక నిర్మాణాలపై, ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ, తల్లి–శిశు బంధంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.కృత్రిమ గర్భంలో శిశువు పెరగడం మానవ సంబంధాలపై ఎలాంటి మానసిక ప్రభావం చూపుతుంది? ఈ పద్ధతిలో జన్మించిన శిశువుల హక్కులు, వారి గుర్తింపు ఎలా ఉంటుంది? ఈ సాంకేతికత దుర్వినియోగం కాకుండా చూసేందుకు ఎలాంటి చట్టపరమైన చర్యలు అవసరం? ఈ ప్రశ్నలకు సమాధానాలు కనుగొనేందుకు చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ అధికారులతో కైవా టెక్నాలజీ సంప్రదింపులు జరుపుతోంది. సమాజం ఈ సాంకేతికతను ఎలా స్వీకరిస్తుందనేది ఇంకా చర్చనీయాంశంగా మిగిలిపోయింది. ఇక ఈ రోబో రూ.12.96 లక్షల ధరతో అందుబాటులో ఉంటుందా అనే సందేహం కలుగుతోంది. అయినప్పటికీ, సంతానలేమి చికిత్సలకు ప్రస్తుతం ఖర్చవుతున్న మొత్తాలతో పోలిస్తే, ఈ ధర సమంజసంగా కనిపిస్తోంది. ఈ సాంకేతికత వాణిజ్యపరంగా విజయవంతమైతే, భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉంది.కృత్రిమ గర్భంతో రోబో శిశు జననం అనేది సైన్స్ ఫిక్షన్ నుంచి వాస్తవంగా మారుతున్న ఒక అద్భుతమైన ఆలోచన. ఈ సాంకేతికత సంతానలేమి సమస్యలను పరిష్కరించడంలో, గర్భధారణ సవాళ్లను తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషించగలదు. అయితే, దీని నీతి, సామాజిక, చట్టపరమైన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

# నిర్మాతలు లేకపోతే బ్రతికేది ఎలా...

హైదరాబాద్, ఆగస్టు 18,

ప్రస్తుతం ఇండియన్ సినిమా రేంజ్ మారిపోయింది. లో బడ్జెట్ లో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ గా నిలపాలనే ఆలోచన అయితే చేయడం లేదు. ఏ స్టార్ హీరోని తీసుకున్న వందల కోట్లలో రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు. అలాగే సినిమా బడ్జెట్ కూడా భారీగా పెరిగిపోయింది. తద్వారా ప్రేక్షకుడి మీద టికెట్ రూపంలో అదనపు భారం వేసి భారీ లాభాలను ఆర్జించాలని ప్రొడ్యూసర్లు భావిస్తున్నప్పటికి అది ఎంత మాత్రం సెట్ అవ్వడం లేదు. ఇక దానికి అనుగుణంగా ప్రేక్షకులు కూడా థియేటర్ కి రావడం తగ్గించారు. ముఖ్యంగా ఒక సినిమాకి బ్లాక్ బస్టర్ టాక్ వస్తే తప్ప వాళ్ళు థియేటర్ కి వచ్చి సినిమాని చూడడం లేదు. అది కూడా ఫ్యామిలీతో రావాలంటే చాలా ఇబ్బంది పడిపోతున్నారు. దీనివల్ల ప్రొడ్యూసర్లకి విపరీతమైన నష్టాలైతే వస్తున్నాయి. మరి ఈ నష్టాలకు కారణం ఎవరు ఈ నష్టాలను పూడ్చేది ఎవరు? నిజానికి ఒక సినిమా సక్సెస్ అయితే థియేట్రికల్ రైట్స్ రూపంలో గానీ, సాటిలైట్ రైట్స్ లో గాని, ఓటిటి ప్లాట్ఫామ్స్ ద్వారా గాని ప్రొడ్యూసర్లు కొంతవరకు లాభాలను సంపాదిస్తారు. కానీ సినిమాలు ఫ్లాప్ అయితే మాత్రం ప్రొడ్యూసర్లకి వందల కోట్లలో నష్టాలు వచ్చి పడుతున్నాయి. మరి దీనికి కారణం ఏంటి ఒక సినిమా ఫ్లాప్ అవ్వడానికి ముఖ్య కారణం ఎవరు అనీ ధోరణిలోనే ఇప్పుడు చాలా రకాల చర్చలైతే జరుగుతున్నాయి. నిజానికి దర్శకుడు ఒక సినిమాని ప్రాణం పెట్టి తీసినప్పుడే ఆ సినిమా సూపర్ సక్సెస్ ని సాధిస్తుంది?లేకపోతే మాత్రం ఎవరు ఎలాంటి నటనను కనబరిచిన కూడా ఆ సినిమా సక్సెస్ అయితే సాధించదు. కాబట్టి సినిమా ఫెయిల్యూర్ కి మూల కారణం దర్శకుడవుతాడు. ఆ సినిమా సక్సెస్ కి అతనే కారణం అవుతాడు, అలాగే ఫెయిల్యూర్ వచ్చినప్పుడు కూడా తనే బాధ్యత వహించాల్సి ఉంటుంది? అందువల్ల మంచి కథలతో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ ని సాధిస్తే బాగుంటుంది.అంతే తప్ప నాసిరకం కథలతో సినిమాలను చేసి ప్రొడ్యూసర్లకు విపరీతమైన నష్టాలను తెచ్చి పెడితే వాళ్లు వాటిని రికవరీ చేసుకోలేక అమ్ముకోవాల్సిన పరిస్థితి అయితే ఏర్పడవచ్చు? ఇక ప్రస్తుతం ప్రొడ్యూసర్ నాగ వంశీ పరిస్థితి కూడా అలాగే తయారైంది. కింగ్డమ్ సినిమాతో 60 కోట్ల నష్టాన్ని చవిచూసిన ఆయన 'వార్ 2' సినిమాని తెలుగులో రిలీజ్ చేసి దాదాపు 50 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తానికైతే 100 కోట్లకి పైన నష్టం వచ్చిందిఇక తన బ్యానర్ నుంచి రాబోయే సినిమాలతో సూపర్ సక్సెస్ ని సాధించి ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నప్పటికి అది ఎంతవరకు సక్సెస్ అవుతోంది అనేది చెప్పలేని పరిస్థితి కాబట్టి ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించి హీరోల రెమ్యూనరేషన్ ను తగ్గించి టికెట్ రేట్ తగ్గించినప్పుడే ప్రేక్షకులు థియేటర్ కి వస్తారు. అలాంటి రోజులు వచ్చినప్పుడే ప్రొడ్యూసర్లు నష్టాల బాట నుంచి లాభాల బాట పడతారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?

# డబ్బింగ్ స్టేజీలో ఓజీ

హైదరాబాద్, ఆగస్టు 18,

మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన నటుడు పవన్ కళ్యాణ్? కెరియర్ స్టార్టింగ్ లో ఆయన మంచి సినిమాలను చేసి చాలా తక్కువ సమయంలోనే పవర్ స్టార్ గా చాలా గొప్ప ఇమేజ్ ని సంపాదించుకున్నాడు. చిరంజీవి తమ్ముడి గా వచ్చినప్పటికి తనకంటూ ఒక ఓన్ స్టైల్ ను ఏర్పాటు చేసుకొని తనకంటు ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ను నిర్మించున్నాడు. ప్రస్తుతం చిరంజీవిని మించిన అభిమానులను సంపాదించుకోవడమే కాకుండా పాలిటిక్స్ లో కూడా తన సత్తా చాటుతున్నాడు. ఏపీ డిప్యూటీ సీఎం గా తన పదవి బాధ్యతలను కొనసాగిస్తున్న పవన్ కళ్యాణ్ సమయం దొరికిన ప్రతిసారి తన ప్రేక్షకులను అలరించడానికి కొన్ని సినిమాలైతే చేస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సంవత్సరం హరిహర వీరమల్లు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ఆ సినిమాతో ఏ మాత్రం తన సత్తాను చాటుకోలేకపోయాడు. ఇక మరోసారి సెప్టెంబర్ 25వ తేదీన ఓజి సినిమాతో యావత్ సినిమా ప్రేక్షకులందరిని అలరించడమే లక్ష్యంగా పెట్టుకొని బరిలోకి దిగుతున్నాడు?ఇక ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఇక ఇలాంటి సందర్భంలోనే పవన్ కళ్యాణ్ సైతం తన పాత్రకి డబ్బింగ్ చెబుతున్నట్టుగా తెలుస్తోంది.తన డబ్బింగ్ మొత్తాన్ని పూర్తిచేసి హరీష్ శంకర్ డైరెక్షన్ లో చేస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ ను కూడా కంప్లీట్ చేయాలని చూస్తున్నాడు. ఇక ప్రస్తుతం సినీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె తాత్కాలికంగా కొనసాగుతున్నప్పటికి ఆ సమ్మె విరమించిన తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ లో పాల్గొనడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు.ఇక ఆలోపు ఓజీ సినిమా డబ్బింగ్ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నాడు?ఇక ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ ఎలాంటి సినిమాలు చేసిన కూడా ఓజీ సినిమాతో తన అభిమానులు తన నుంచి ఎలాంటి సినిమానైతే ఎక్స్ పెక్ట్ స్తున్నారో అలాంటి ఒక అద్భుతమైన సినిమాని ప్రేక్షకులకు అందించడానికి ఆయన సిద్ధమయ్యారట.మరి ఈ సినిమాతో పాన్ ఇండియాలో భారీ గుర్తింపును సంపాదించుకోవడమే కాకుండా ఆయనకంటూ ఒక సపరేట్ క్రేజ్ ను కూడా తెచ్చుకుంటాడు అంటూ అతని అభిమానులు అలాగే ఓజీ సినిమా మేకర్స్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు? చూడాలి మరి పవన్ కళ్యాణ్ కెరియర్ లోనే ది బెస్ట్ సినిమాగా ఈ మూవీ నిలుస్తుందా లేదా అనేది?

# ప్రజా వేదికలో పాల్గొన్న దేవినేని

గుంటూరుమంగళగిరి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన "ప్రజా వేదిక" కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా పాల్గొన్నారు.

దేవినేని మాట్లాడుతూ కార్యక్రమ వివరాలుప్రజా వేదిక కార్యక్రమం టీడీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడానికి ఒక వేదికగా రూపొందించబడిందని అన్నారు.

దేవినేని ఉమామహేశ్వరరావు, కుప్పం రాజశేఖర్ ఈ సందర్భంగా బాధితుల నుండి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు

నందిగామ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ సంబంధిత సమస్యలపై రైతులు మాజీ మంత్రి దేవినేని ఉమాకు విజ్ఞప్తి చేయగా జలవనరుల శాఖ అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అనేక హింసలకు, అన్యాయాలకు గురయ్యారని, ఇప్పుడు వస్తున్న ఫిర్యాదులు దానికి సాక్ష్యమని అన్నారు టీడీపీ నాయకత్వం ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని, చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు న్యాయం చేయడమే ధ్యేయమని ఆయన స్పష్టం చేశారని అన్నారు.

# భారీగా పెరగనున్న ఫ్యాన్సీ నెంబర్ల రేట్లు కనీస వేలం ధర రూ. 40 వేలు

హైదరాబాద్, ఆగస్టు 18,

ఫ్యాన్సీ నంబర్లు.. వాహనాలు ఉన్న వారికి వీటిపై ఎంతో మోజు. ఎలాగైనా తమ కారుకు ఆకర్షణీయమైన నంబర్ ప్లేట్ బిగించుకునాలని ఉబలాటపడే వాహనదారులు ఎందరో. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్యాన్సీ నంబర్ల ధరలు పెంచేందుకు కసరత్తు సిద్ధం చేస్తూ బుధవారం ప్రజాభిప్రాయ సేకరణకు కూడా సిద్ధమైంది.అయితే ప్రభుత్వం ఫ్యాన్సీ నంబర్ల ధరలు పెంచేందుకు సిద్ధమైనా... సాధారణ నంబర్లకు కూడా భారీగా ధరలు పెంచేందుకు నిర్ణయించడంపై వాహనదారులు మండిపడుతున్నారు. ఫ్యాన్సీ అంటే 9999, 6666, 3333, 1, 3, 9 లాంటి నంబర్లు మాత్రమే అని భావించేవారు. అందుకే వాటికే ఎప్పటి నుంచో భారీ డిమాండ్ ఉంటోంది. 6669, 9996, 3339, 4445 వంటి నంబర్లకు పెద్దగా డిమాండ్ ఉండేది కాదు. అందుకే వీటిని చాలా తక్కువ ధరతో సొంతం చేసుకునేందుకు అవకాశం ఉండేది. ఇప్పుడు ఈ సాధారణ నంబర్లకు కూడా భారీగానే ధరలు నిర్ణయించారు. 2006లో తీసుకువచ్చిన జీఓ ఎంఎస్ నం.175 ప్రకారం ప్రస్తుతం ఫ్యాన్సీ ధరలు నడుస్తున్నాయి. రూ. 50వేలకు అత్యంత ఫ్యాన్సీ నంబర్లన 1, 9, 999, 9999 వంటి నంబర్లను దక్కించుకునేందుకు అవకాశం ఉండేది. ఇక రూ. 30వేలు చెల్లించి 99, 333, 555, 666, 777, 888, 2222, 3333, 4444, 5555, 6666, 7777, 8888 తరహా నంబర్లు... రూ. 20వేలు చెల్లిస్తే 123, 222, 369, 444, 567, 786, 1111, 3366, 3456, 4455 వంటి నంబర్లు లభించేవి. ఇక రూ. 10వేలు చెల్లిస్తే 3, 5, 6, 7, 111, 234, 306, 405, 789, 818, 909, 1188, 1234, 1314, 1818, 1899, 2277,2772, 2345, 2727, 2799, 3636 తరహా నం బర్లు ఇచ్చేవారు. రూ. 5 వేలు చెల్లిస్తే కార్లకు పైన లేని నంబర్ల కాకుండా మిగతా నంబర్లు కేటాయించేవారు. ఇక బైక్‌ల విషయానికి వస్తే రూ.2వేలు చెల్లించి ఫ్యాన్సీ నంబర్లలో చివరి వరుసలో ఉండే వాటిని తీసుకునేందుకు ఛాన్స్ ఉండేది. తీసుకువచ్చిన ధరల పట్టిక చూస్తే కళ్లు తిరుగుతాయి. అయితే ఫ్యాన్సీ నంబర్ల కోసం ఎగబడే ధనవంతులను చూస్తే పోనీలే బాగానే పెంచారు అని అందరూ అంటున్నా.. సా మాన్యులకు కూడా కాస్తో కూస్తో ఉన్న ఫ్యాన్సీ నంబర్ల చివరి శ్రేణిని కూడా లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని వాపోతున్నారు. గతంలో ప్రారంభ ఛార్జీనే రూ. 50వేలు ఉంటే ఆ స్థానంలో మోస్ట్ ఫ్యాన్సీ నంబర్ 9999 కోసం రూ.1,50,000, 1, 9, 6666 వంటి ప్రత్యేక సంఖ్యలకు రూ.1,00,000 అంటూ రెండు కొత్త స్లాబులను తీసుకువచ్చారు. వీటితో పాటు 99, 999, 3333, 4444 వంటి నంబర్లకు రూ.50,000గా నిర్ణయించారు. ఒకే నంబర్ కోసం అనేక దరఖాస్తులు వచ్చిన సందర్భంలో బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా అత్యధిక మొత్తం నమోదు అయిన దరఖాస్తుదారునికి నంబర్ కేటాయిస్తారు. ఇక్కడివరకు బాగానే ఉన్నా ఇతర ప్రత్యేక సంఖ్యలకు రూ.40,000 వరకు వసూలు చేస్తామని చెప్పడమే మధ్యతరగతి వాహనదారులకు రుచించడం లేదు. గతంలో ఇది రూ. 10వేలకు లభించేది. దీన్ని ఏకంగా రూ. 40వేలు చేశారు. అలాగే సాధారణ సంఖ్యలకు అంటూ మరో స్లాబ్ రూ.6 వేలుగా నిర్ణయించారు. ఇందులో టూ వీలర్లకు రూ.3వేలుగా పేర్కొన్నారు. ఇతర ప్రత్యేక సంఖ్యలకు రూ. 40వేలు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి ప్రజలు ఇక ఫ్యాన్సీ నంబర్ల ఆలోచనే చేయబోరని రవాణా శాఖకు చెందిన ఓ అధికారి వాపోయారు. ధనవంతులకే ఫ్యాన్సీ నంబర్లా... సాధారణ ప్రజలకు మోస్ట్ ఫ్యాన్సీ నంబర్ కాకున్నా ఓ మోస్తరు ఫ్యాన్సీ నంబర్ అయినా అందకుండా చేస్తారా అని వాహనదారులు మండిపడుతున్నారు.

## మూసీ నది వద్ద ప్రత్యక్షమైన మొసలి

హైదరాబాద్

లంగర్ హౌస్ వద్ద మూసీ నదిలో మొసలి ప్రత్యక్షమైంది. పిల్లలు ఆడుకుంటుండగా ఓ బండరాయిపై మొసలి కనిపించిందని స్థానికులకు తెలిపారు. వెంటనే పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో మొసళ్ల సంచారంతో భయాందోళనకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## మునిసిపల్ కమిషనర్లను అప్రమత్తం చేసిన మంత్రి నారాయణ

అమరావతి

భారీ వర్షాలతో మున్సిపల్ కమిషనర్లను మంత్రి నారాయణ అప్రమత్తం చేసారు. వర్షాలతో జనజీవనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలి. రోడ్లపై నీరు నిలవకుండా అవసరమైన యంత్రాలు ఏర్పాటు చేసి బయటకు తరలించాలి. విజయవాడలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలి.

## మంజీరా పోటెత్తింది

సంగారెడ్డి మంజీరా నది మహోగ్రరూపం దాల్చింది. డ్రోన్ దృశ్యాలు వరద ఉధృతికి అద్దం పడుతున్నాయి. వరద గుప్పిట్లో ఏడు పాయల ఆలయ పరిసరాలు వుండిపోయాయి. సింగూరు ప్రాజెక్ట గేట్లు ఎత్తడంతో ఘనపురం ప్రాజెక్ట పొంగిపోర్లుతున్నాయి. ఏడు పాయల ఆలయం వద్ద గర్భగుడి పై కప్పుకు వరద నీరు తాకింది. రోజురోజుకు మంజీరా నదికి వరద పోటు పెరుగుతోంది.

## పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

### -ఘనంగా నివాళ్లర్పించిన మాజీ మేయర్ వై.సునీల్ రావు



కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 18(భారత శక్తి):సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన చక్రవర్తి వీరుడని, పోరాట యోధుడిని బిజెపి నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఒక పోరాట యోధున్ని స్మరించుకోవడం మరువలేమని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ లోని రేకుర్తి చౌరస్తా, అల్గునూర్ మానేరు వంతెన పై గల పాపన్న గౌడ్ విగ్రహాలకు.. మాజీ కార్పొరేటర్లు, బిజెపి నాయకులు, గౌడ సంఘం నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు.. పీడిత ప్రజల కోసం పోరాటం చేసిన మహనీయుల చరిత్రను మరువకుండా భావితరాలకు వారి పోరాట పటిమను తెలియజేయాలన్నారు. గొప్ప వీరులను ఎన్నిసార్లు పూజించినా తప్పు లేదన్నారు. తెలంగాణ గడ్డపై పుట్టి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి, కులవృత్తులను కాపాడుకోవడానికి పీడిత ప్రజల కోసం గోల్కొండ నవాబులపై పోరాటం చేసిన వీర యోధుడు పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. గోల్కొండ ఖిల్లా పై జెండాను ఎగురవేసి.. అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా చూసిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్, గౌడ సంఘం నాయకులు గుర్రం శ్రీనివాస్, ఎల్లయ్య, సత్యం, వేంకటేశం, నేరెళ్ల అజయ్, మాజీద్, బీజేపీ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, బండారి గాయత్రి, సుమన్ గౌడ్, మహేష్, బాలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం: జిల్లా కలెక్టర్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమానత్వాన్ని నమ్మిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల హక్కుల కోసం పోరాడి, ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యస్ఫూర్తి నింపారని, పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం, పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఒ జీవరత్నం, డిటిఒ సరోజ, గౌడ సంఘం నాయకులు ముష్కం రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాప్ తో సర్కారీ భూముల రక్షణ

హైదరాబాద్, ఆగస్టు 18, హైదరాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూముల రక్షణ కోసం రెవెన్యూ శాఖ సరికొత్త డిజిటల్ యాప్‌ను అభివృద్ధి చేస్తోంది. బైజాక్యుటీ సొల్యూషన్స్ రూపొందిస్తున్న ఈ యాప్ ద్వారా ప్రభుత్వ భూముల వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి, జియోట్యాగ్ చేయనున్నారు. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ యాప్, భూముల నిర్వహణలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుంది.జిల్లాలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడటానికి రెవెన్యూ శాఖ ఒక సరికొత్త డిజిటల్ యాప్‌ను రూపొందిస్తోంది. బైజాక్యుటీ సొల్యూషన్స్ అనే ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తోంది. ఈ యాప్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ భూముల వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి పారదర్శకంగా వాటిని పర్యవేక్షించవచ్చని అధికారులు తెలిపారు. ఈ యాప్‌లో ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, ఇతర ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూములు, అలాగే కోర్టు కేసులలో ఉన్న భూముల వివరాలను కూడా నమోదు చేస్తున్నారు.ప్రభుత్వ భూముల చుట్టూ 'రెడ్ మార్క్' ఏర్పాటు చేసి, వాటిని జియోట్యాగ్ చేయనున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో, డిజిటల్ మ్యాప్‌లో భూముల కొలతల్లో ఏ మాత్రం తేడా ఉండదు. ఈ యాప్‌లోని జియోట్యాగ్ చేసిన చిత్రాలు, వివరాలు భూ కబ్జా ప్రయత్నాలను గుర్తించడంలో సహాయపడతాయి.

## వర్షాలు కురుస్తే మా ఇంట్లోకి నీళ్లు వస్తుండే, గత 30 సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక చాలా అవస్థలు పడ్డాం.

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 18: వర్షాలు కురుస్తే మా ఇంట్లోకి నీళ్లు వస్తుండే, మన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మదన్ అన్న వల్ల మాకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చిందని ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులు అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం కృష్ణాజివాడి, ఎంద్రియాల్, బ్రాహ్మణపల్లి, దేవాయిపల్లి, దేమే, సంగోజీవాడి గ్రామాల్లో భారీ వర్షాలు పడుతున్నా వెనక్కి తగ్గకుండా, స్వయంగా ఎం పి డి ఒ, ఎ,ఇ లు, గ్రామ పంచాయతీ సెక్రటరీలతో కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారి ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తక్షణమే పరిష్కరించడం ఆయన సేవాభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని, లబ్ధిదారులు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక చాలా అవస్థలు పడ్డామని అన్నారు. ఎమ్మెల్యే చొరవతో మాకు ఇందిర్మమ్మ ఇల్లు మంజూరు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మా సొంత ఇంటి కల నెరవేరబోతోందని అన్నారు. బిల్లు కుడా నేరుగా మా బ్యాంకు ఖాతాలో జమ కావడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్, పేదోడు తన ఇంట్లోకి గృహప్రవేశం చేసిన రోజు నాకు నిజమైన విజయం లభించినట్లే, అంటూ భావోద్వేగంగా చెప్పారు. గ్రామాల్లో ఇందిరమ్మ



కాలనీల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.ఇటీవలిలో గృహనిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ ని కలిసి, నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అభ్యర్థించారన్న విషయాన్ని కూడా తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవాలని లక్ష్యంగా మదన్ మోహన్ గ్రామగ్రామాన ప్రజల భాగస్వామ్యంతో పనిచేస్తున్నారు. అభివృద్ధిలో ఎల్లారెడ్డిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రజా సంక్షేమ మార్గంలో ఆయన చేస్తున్న ఈ ముందడుగు,ప్రభుత్వం,ప్రజల మధ్య దృఢమైన నమ్మకాన్ని ఏర్పరుస్తోందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి జానపద భజన పోటీల్లో శ్రీరామ కోలాట బృందం కి మొదటి స్థానం



తిరుపతి జిల్లా ప్రతినిధి, ఆగష్టు18(భారత శక్తి): తిరుపతి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన శ్రీమతి పరస కస్తూరమ్మ ఐదవ సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, కళాకారులకు రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహించారు.భజన పోటీలలో వివిధ జిల్లాల నుండి 15 టీములు పాల్గొనగా తిరుపతి రూరల్ మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీలోని గురువు చికోలు నారాయణదాసు, డప్పు వాయిద్య మాస్టర్ సుందర్ కుమార్ వారి శ్రీరామ కోలాట బృందం మొదటి స్థానంలో నిలిచి 20వేల రూపాయలు నగదు బహుమతి, ప్రతి కళాకారుడికి ప్రశంసా పత్రము గురువులకు శాలువా తో పరసరత్నం,శరత్ చంద్ర, యాదగిరి, కుమార్ రెడ్డి చేతులమీదుగా సత్కరించినారు. ఈ నృత్య పోటీలలో చిన్నారి గీతిక కోలాట నృత్యానికి వీక్షకులు మంత్రముగ్ధులైనారు.ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి గ్రూప్ సభ్యులకు ప్రశంస పత్రాలు, గురువు లకు శాలువా లతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో భజన బృందాల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గాయకులు, కవి కడివేటి మునిరత్నం, రెడ్డి ప్రసాద్,రెడ్డప్ప, మరియు ఎన్ ఎస్ ఎఫ్ ఫౌండర్ నీరుగట్టు నగేష్, డీఎస్పీ శ్యాంసుందర్, ఆర్పీ ఐ అధ్యక్షులు అంజయ్య,రామచంద్రారెడ్డి, సురేంద్ర కుమార్ రెడ్డి, మిమిక్రీ ఆర్టిస్ట్ శాంబోల హరినాథ్, వివిధ జిల్లా ల నుండి వచ్చిన కళాకారు లు, గురువు లు మొదలైన వారు పాల్గొన్నారు.

మల్లంగుంట లో సంబరాలు

తిరుపతి రూరల్ మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీలో శ్రీరామ కోలాట బృందం కి ఘన స్వాగతం లభించింది. శ్రీమతి కస్తూరి రత్నం 5వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం పేదలకు ఉచిత వైద్య శిబిరాలు జానపద కళాకారులకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ జానపద భజన పోటీలకు వివిధ జిల్లాల నుంచి 15 బృందాలు పోటీ పడగా తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీ కి చెందిన శ్రీరామ కోలాట బృందం ప్రథమ బహుమతి ప్రశంసా పత్రాలు అందుకని సందర్భంగా గ్రామస్తులు పెద్దలు చిన్నలు అందరూ శ్రీ అభయాంజనేయ స్వామి వద్ద ఘన స్వాగతం పలికారు. టపాకాయలు కాల్చుతూ గ్రామంలోకి స్వాగతం పలికి గ్రామ దేవత వెలవాడమ్మ ముత్యాలమ్మ ఆలయం దగ్గర కర్పూర హారతులతో స్వాగతం పలికి ఆనందం వ్యక్తపరుస్తూ భజన బృందం సభ్యులను పిల్లల్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతి సుధాకర్, అశోక్,సుభాష్,మచ్చల హరి ప్రసాద్, రామానుజపల్లె గురవయ్య, తిరుపతి రామచంద్రయ్య, సుమలత మనోజ్,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జి పై కదలిక

### ఎంపీ వద్దిరాజు లేఖకు రైల్వే మంత్రి స్పందన

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 18:చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం పై కదలిక వచ్చింది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉ ందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు తెలిపారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర ఆగస్టు 7వ తేదీన రైల్వే మంత్రికి రాసిన లేఖలో.. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. తరచూ గేటు మూసి ఉ ంచడం వల్ల గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. ఎంపీ రవిచంద్ర కు తిరిగి లేఖ రాశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం 107 లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ నిర్మాణం కోరుతూ చేసిన వినతిపై సాధ్యాసాధ్యలను సంబంధించి సమగ్ర



నివేదిక కోరుతూ రైల్వే ఉన్నతాధికారులు ఆదేశించడం జరిగిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ లేఖలో బదులిచ్చారు. దీంతో రామకృష్ణాపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి.. బ్రిడ్జి నిర్మాణం దిశగా కృషి చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో మొదటిసార్లి క్రెచ్ కేంద్రం ఏర్పాటు: మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (భారత శక్తి) : రాష్ట్రంలో మొదటిసారిగా ప్రవేశపెట్టిన క్రెచ్ కేంద్రాలు పిల్లల సంరక్షణ సేవలను అందించేందుకు, పగటిపూట తమ పిల్లలను చూసుకోలేని తల్లిదండ్రులు కేంద్రాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు మండలం జగన్నపేట గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అంగన్వాడి డే కేర్ కేంద్రం ప్రారంభోత్సవం చేశారు.అనంతరం అంచనా 15 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సరైన క్రెచ్ కేంద్రాలు లేకపోవడం తో తరచుగా, మహిళలు బయటకు వెళ్లి పని చేయడానికి ఇబ్బందిగా మారిపోయిందని, తమ పిల్లలకు సరైన పిల్లల సంరక్షణ మరియు రక్షణ కల్పించడంలో పనిచేసే తల్లులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను పరిష్కరించడానికి, పల్నా పథకం ద్వారా డే-కేర్/క్రష్ కేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన క్రెచ్ సౌకర్యాలను అందించబడుతాయని



పోషకాహార%శీ%, పిల్లల ఆరోగ్యం, పెరుగుదల పర్యవేక్షణ వంటి సేవలు డే-కేర్/క్రెచ్ కేంద్రాలు అందిస్తాయని తెలిపారు.ములుగు జిల్లా లో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం వెంకటాపురం (04) ఐ సి డి ఎస్ ప్రోజెక్టుల పరిధిలో పల్నా పథకం ద్వారా 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తల్లి తండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ డైరెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ వినోద్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి టి. రవి, తెలంగాణ స్టేట్ లీడర్ మొబైల్ క్రెచ్ మాణికప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ మొబైల్ క్రెచ్, రాంప్రసాద్, సీడీపీఓ ములుగు కె.శిరీష, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని లీజు రద్దు చేయాలి : వ్యవసాయ కార్మిక సంఘం



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 18(భారత శక్తి):కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామయాలానికి సంబంధించిన ప్రభుత్వ భూమి ప్రైవేటు విద్యాసంస్థలకు తొవ్వ 99 సంవత్సరాలు లీజుకు ఇచ్చినారు. ఇట్టి భూమిని ప్రైవేటు వ్యక్తులే ప్రైవేట్ విద్యాసంస్థలకు లీజుకు ఇచ్చినారు .దేవాలయ భూమిని ప్రైవేటు విద్యాసంస్థలకు తొవ్వ పోవుటకు స్థలం లీజుకు ఇచ్చిన దానిని రద్దుచేసి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు లేదా దేవాలయానికి ఉపయోగించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి పిర్యాదు చేసారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు చేస్తామని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవంపల్లి అజయ్, ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ చేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు18(భారత శక్తి):సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో కౌండిన్య యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని సోమవారం సభ్యులతో కలిసి మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆవిష్కరించారు.

విగ్రహావిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే గంగులను కౌండిన్య యువత సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా గంగుల మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశలు కొనసాగిద్దాం...సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని. యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధబ్బెట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కూర శ్యామ్ సుందర్ రెడ్డి,కౌండిన్య యువత అధ్యక్షులు జక్కు అజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర ప్రణయ్ గౌడ్, కార్యదర్శి మూల బలరాం గౌడ్, సభ్యులు వడ్లకొండ చందు, బుర్ర శ్రీకాంత్, కొట్టేపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం సభ్యులుమూల లక్ష్మిరాజం గౌడ్ తోపాటు గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి స్వతంత్ర నిర్మాణ యోధుడు శుభాష్ చంద్ర బోస్ 80వ వర్ధంతి వేడుకలు




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 18:నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి సందర్భంగా బోనకల్ సుభాష్ చంద్రబోస్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ మరియు యూత్ అధ్యక్షులు షేక్ వజీర్ ,రాజశేఖర్, విక్కీ, రాజా, నాగరాజు, వెంకటేష్.బాజీ చరణ్. భాను. పార్ధు. వినయ్. సాయి. అనిల్. తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 18:వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సర్దార్ పాపన్న గారి పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ పి ప్రావీణ్య



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 18 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన బోనకల్ షైన్ స్కూల్ యాజమాన్యం



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఆగస్టు 18:స్థానిక షైన్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.పిల్లలు శ్రీకృష్ణ, గోపిక వేశాధారణతో అందరిని ఆకట్టుకున్నారు.పిల్లలు తమ ఆట, పాటలతో అందరిని అలరించారు.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలు ఎంతో ఉత్సాహంతో ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్నారు.పాఠశాల వాతావరణం అంత ఆట, పాటలతో, సంతోషం తో నిండిపోయింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ కృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా కృష్ణాష్టమి జరుపుకుంటారని,శ్రీ కృష్ణుడు విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారం అని అన్నారు.కృష్ణుడి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ శ్రీ కృష్ణుడు గోపబాలకుడిగా,సోదరునిగా, అసుర సంహారిగా,ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు లోక కళ్యాణం కోసం పోషించాడని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు,ఉపాధ్యాయ బృంద%శీ%,బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిరస భరితం శ్రీ కృష్ణ తత్వం





కన్నయ్య ఎప్పుడూ అమ్మ యశోద దగ్గర చేరి "తల దువ్వి పింఛం పెట్టవే! ఓ యమ్మా! నన్ను గోపాల కృష్ణుడనవే!" అని అడుగుతూ ఉండేవాడు. అప్పుడు యశోదమ్మ "కన్నా! నీవు చక్కగా పాలు త్రాగితే నీ కురులు ఒత్తుగా ఎదుగుతాయి. అప్పుడు నీకు చక్కగా జుట్టు దువ్వి, పింఛం పెడతాను. చక్కగా పాలు త్రాగు." అంటూ బుజ్జగించేది! అలా అమ్మ కరస్పర్శా మృతంతో ఒత్తుగా పెరిగి, మెడ మీద దోబూచులాడే కన్నయ్య కురులు తల దువ్వి నెమలి పింఛం పెట్టేలా ఎదిగాయి.

అహం వీడితే అంతా భక్తి భావనే

శిరస్సున నెమలి పింఛంతో, నుదుట కస్తూరి తిలకంతో, ధగద్ధ గాయమాన మణిహారాలతో, కనకాంబరధారియై, ఒక చేత గోవులను కాచే కర్రతో, నడుమున చిరుగాలికి కదిలే ఎరుపు కుచ్చుల పిల్లన గ్రోవితో ఆ పురుషోత్తముడు మూర్తి దాల్చిన గోపాలుడై గోగణాన్ని రక్షిస్తున్నాడు. జన్మాంతర పుణ్యం పండిన ఆ గోపాలురు తమ సర్వస్వాన్నీ కృష్ణ సాన్నిధ్యంలో అర్పణ చేసుకున్నారు. అక్కడ 'అహం' లేదు. అంతా పరమాత్మ భావనే.

యమునా నదీ సైకతాల్లో ఆడి, పాడి, అలసి సొలసి చెట్ల క్రింద అంతా చేరగిల పడితే, పొన్నమాను కొమ్మ మధ్యన కూర్చుని, కన్నయ్య పిల్లనగ్రోవిని ఊదడం మొదలు పెట్టేవాడు. ఆ మురళీ గానంలో జగత్తు రసమయం అయిపోయేది. గోపబాలకులు కొందరు ఆ కృష్ణ పాదాల దగ్గర జారగిలపడి, కొందరు పాదాలు పట్టుకుని, కొందరు తన్మయంతో, ఆర్తితో చేతులు చాచి ఆ రసమయ జగత్తులో ఓలలాడుతూ ధన్యులు అవుతున్నారు. గోవులు మోరలు ఎత్తి, అరమోడ్పు కన్నులతో గోవిందుని చూస్తూ, మురళీ గాన రసాస్వాదనలో దేహాలు పులకించి, ఆపలేని చేపుతో, పాలధారలతో పృథ్వికి అభిషేకం చేస్తున్నాయి. లేగదూడలు గోమాతలు స్రవించే పాలను త్రాగాలన్న తలపే లేక, చెవులు రిక్కించి, నాదోపాసకుల్లా తోకలు ఎత్తి కన్నయ్య ముఖంలోకి తన్మయత్వంగా చూస్తున్నాయి. ఆ మాధవుని ముఖతః జాలువారే ఆ నాదరస వాహిని ప్రాణికోటి జన్మాంతర కర్మల భవబంధాలను పటాపంచలు చేస్తున్నది. అంతా తేజోమయం, రసమయం.

సమర్పణతో పరమాత్మ దర్శనం

కొంతసేపటికి సృష్టికే రసపుష్టి కలిగించే వేణుగాన లహరి ఆగింది. అందరికీ బాహ్య స్మృతి కలిగింది. ఆకలి దప్పులు తెలిశాయి. అప్పటి వరకు పరమాత్మతో రమించిన ఆ మనుస్సులకు మరల మాయా మోహం క్రమ్మింది– "కృష్ణయ్యా! ఆకలి వేస్తున్నది చల్ది తిందాం రావా!" అని ఆహ్వానించారు. అష్టవిధ క్రియలతో భువనాండాన్నీ లక్షణాంగములుగా పుట్టించే ఆ బ్రహ్మాండ భాండోదరుడు, భక్త జన మందారుడు జన్మ జన్మల పుణ్యరాశు లైన ఆ గోపాలురు ఆర్తితో సమర్పించిన నివేదన కు పరమానందం చెందాడు. సమర్పణ తప్ప వేరెరుగని ఆ గోప బాలుర ఆకులలోని చల్దినీ, చల్ల మిరపకాయలనూ నానారస సమన్వితంగా స్వీకరించాడు. గోవిందుని సాహచర్యంలో గోకులం, గోగణం కూడా దినమొక క్షణంగా వెళ్ళ దీస్తున్నాయి. గోధూళి వేళ అయిన దగ్గర నుండి కన్నయ్య కోసం యశోద ఎదురు చూస్తున్నది. కనుచీకటి పడుతున్నది. అడవిన తిరిగి, ఎండలో ఆడి, యమునలో నాని, అలసి సొలసి వసివాడి వచ్చే తన బిడ్డను జాలితో, ప్రేమతో అక్కున చేర్చుకొని బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకున్నది. లోనికి తీసుకొని వెళ్ళి మందోష్ణజలంతో స్నానం చేయించింది. చందన లేపనం పూసింది. ఆ మేటి తండ్రి అలకల తడిని సాంబ్రాణి ధూపంతో అల్లార్చింది. జున్నుతో, వెన్నతో, పరమాన్నాలతో, పనస తొనలతో పసిడి గిన్నెలో పుష్టిగా, తుష్టిగా భోజనం పెట్టింది. జిడ్డు మూతిని కొంగుతో తుడిచింది.

ఊయల మంచం మీద మెత్తని పానుపు వేసి కన్నయ్యను మురిపెంగా పడుకోపెట్టింది. కన్నయ్య తలను నెమ్మదిగా నిమురుతూ, ఎన్ని జన్మల పుణ్యమో తన కొంగు బంగారం అయిందని మురిసిపోతూ ఊయలను ఊపసాగింది. రాజీవ లోచనుడు కనులను నెమ్మదిగా అరమూతలు వేశాడు. బిడ్డ నిద్రించాడనుకున్నది అమ్మ యశోద. కానీ సృష్టిలో తనను తాను బందీ చేసుకున్న ఆ బాలపరమాత్మకు నిద్ర ఎక్కడిది? అయినా ఎందరో తల్లులు, ఎందరో భక్తులు ప్రతి నిత్యం ఆ పరమాత్మకు సమర్పణ చేసే భక్తి ఉపచారాలు ఇవే. ఆ తల్లి యశోదలా, ఆ గోపబాలకుల్లా, పరమాత్మను నిత్యం లాలించి పాలించే ఇంట్లో దీపకళికల్లాంటి పసివాళ్ళు, అనంత రూపుడైన పరమాత్మకు ప్రతిరూపాల్లా నట్టింట నడయాడతారనేది తరతరాల భారతీయ సంప్రదాయపు భక్తి ఒరవడి. అదే అందరికీ అవశ్యం ఆచరణీయం. ఇహపరాలకు ప్రథమ సోపానం.

"సాహిత్య కళా విభూషణ"
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
చౌదూరి నరసింహారావు
సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక
విశ్లేషకులు, ప్రవచన కర్తలు

## అర్జీ దారుల సమస్యలను సంతృప్తి స్థాయి లో పరిష్కారానికి చర్యలు చేపట్టండి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



వై ఎస్ ఆర్ కడప,ఆగస్టు 18(భారత శక్తి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలలో పరిష్కారంలో అర్జీదారులు సంతృప్తి స్థాయిలో పరిష్కారం ఉండేలా చర్యలు చేపట్టాలని త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత తో నిర్వహిస్తున్నదన్నారు. పి జి ఆర్ ఎస్ లో అందిన పరిష్కారం లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు.అర్జీలకు నాణ్యమైన పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.

అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

1) కాశినాయన మండలం రెడ్డి కొట్టాలకు చెందిన శ్రీమతి పి సుబ్బలక్ష్మమ్మ కంద్రాసుపల్లెకు చెందిన రమా మరియు సోదరులు తన ఆస్తి అయిన ఇల్లు, రెడ్డి మాను వద్ద 1.80 భూమి, కేశాపురం వద్ద 1.00 ఎకరా భూమి మరియు ఇంటి వద్ద 0.90 సెంట్లు స్థలమును ఆక్రమించి ఉన్నారని వారి నుండి తన స్థలము, ఆస్తి విడిపించి న్యాయం చేయాలని పరిష్కార వేదిక నందు అర్జీని సమర్పించారు.

2) కడప చెమ్ముమియాపేట కు చెందిన ఎస్ ఖలీల్ భాష వారికి విచారణ చేయకుండానే వికలాంగుల పెన్షన్ రద్దు చేశారని తనకు తిరిగి పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ అర్జీని సమర్పించారు.

3) మైదుకూరు మండలం బొండ్లవరం గ్రామానికి చెందిన కె నాగ మునయ్య తన భూమిలో ఫోర్జరీ పత్రాలతో ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ తొలగించుట కొరకు ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.

4) జమ్మలమడుగు బొమ్మేపల్లి గ్రామానికి చెందిన ఎం రెడ్డప్ప నాయక్ తనకు తల్లికి వందనం పథకం మంజూరు చేయగలరని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.

5) తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన బి చంద్రశేఖర్ రెడ్డి వీరి గ్రామంలోని 4వ రేషన్ షాప్ ను రద్దు చేసే 3వ షాపు కు ఇంచార్జి ఇవ్వవలసినదిగా కోరుతూ అర్జీని సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి: రోళ్ళ రమేశ్

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 : తానూర్ మండలం లోని భోసి గ్రామంలో గత బుధవారం రోజు రాత్రి వీర నారీమణి ఐలమ్మ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడం చాలా అమానవీయ మైన దుస్సంఘట అని, దొషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, మరియు ధ్వంసమైన విగ్రహం స్థానం లో కాంస్య విగ్రహం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయాలని ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ అన్నారు.

సోమవారం బోసి గ్రామ మరియు నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులతో కలిసి విగ్రహాన్ని సందర్శించి మాట్లాడటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వారితో పాటు నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు తోట రాము, చుక్క బొట్ల భోజన్న, భైంసా ఆత్మ చైర్మెన్ సిద్ధం వార్ వివేకానంద, కుబీర్ మాజీ వ్యవసాయ మార్కెట్. చైర్మెన్ ఎన్నెల అనీల్, పిఎసిఎస్. వైస్ చైర్మెన్ పసుల నాగనాథ్, మాజీ



ఎంపీటీసీ గోపాల్, మాణికదాస్, బాలాజీ, పీ.ప్రకాష్ గార్లతో పాటు భోసి గ్రామ మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మరియు గ్రామ మున్నూరుకాపు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 :నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....


ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష,10,000 వేలు జరిమానా




కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 18(భారత శక్తి): మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి కరీంనగర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడు రోజుల జైలు శిక్ష రూ. 10,000 జరిమానా విధించింది.రాజస్థాన్‌కు చెందిన నర్సిరామ్ (40), తండ్రి లాలారామ్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి, సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి రవీందర్ రెడ్డి, నిందితుడు తెలంగాణ మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం నేరం చేసినట్లు నిర్ధారించారు. దీంతో నిందితుడికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. శిక్ష అమలు నిమిత్తం నిందితుడిని కరీంనగర్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శిశు గృహం ద్వార యు.ఎస్.ఏ దంపతులకు శిశువు దత్తత




కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 18 (భారత శక్తి): మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మాత శిశు గృహంలో పెరుగుతున్న 3 సంవత్సరాల పాపను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా యూ.ఎస్.ఏ కు చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. వీరికి ఇదివరకే బాబు జన్మించగా ఆడ శిశువు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్నారు. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు నిబంధనల ప్రకారం విచారించి ఆడ శిశువును దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయు భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 18(భారత శక్తి):సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన



విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల స్వామి గౌడ్, పట్టణ అధ్యక్షులు దూలం అంజయ్య, రాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క్ రాజు గౌడ్, పురుషోత్తం ,ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గనగోని సత్యం, బండారి గాయిత్రి, శరణ్య, ఉయ్యాల శ్రీనివాస్ , బైరీ రాజు గౌడ్, బిసి సంఘం నాయకులు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు






ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (భారత శక్తి) : వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలనిఎ సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

### 40 మందికి పరీక్షలు,ఆరుగురుకి ఆపరేషన్‌కు తరలింపు.



వేములవాడ,ఆగస్టు 18 (భారత శక్తి) : వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 40 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,6 గురికి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఆపరేషన్ చేయించుకునే వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేయనున్నట్టు రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోలిపాక నరసయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపులు అందించాలని దృక్పథంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీపీ,షుగర్, డయాబెటిస్,థైరాయిడ్ వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు,ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్‌పై కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు జాగృతి కల్పించడానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.సేవాభావంతో గ్రామాల్లో పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి సహకరించే కార్యక్రమాల్లో యువత కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.శిబిరానికి మంచి స్పందన లభించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ,రేకుర్తి కంటి దవాఖాన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అధ్యక్షులు కొలిపాక నరసయ్య హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న రాజన్న లయన్స్ క్లబ్ బృందానికి స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, చార్టెడ్ అధ్యక్షుడు గోస్కుల రవి, రోమాల ప్రవీణ్,అడ్డిక జైపాల్ రెడ్డి, దాన తిరుపతి, పసుల అంజయ్య, గోపు రమేష్, సుంకరి నరేందర్ లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం..

కమాన్ పూర్ కమాన్ పూర్ మండలంలో పేర్కొపోయిన సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద స్థానిక సమస్యల పై బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ అధ్యక్షతన నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష కు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నిరసన దీక్ష ప్రారంభించిన అనంతరం కమాన్ పూర్ మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ సమస్యలను తెలుపుతూ “ప్లే కార్డులను” ప్రదర్శించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 18(భారత శక్తి): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఊరు కొడితే ఏమి ఫలం ,పల్లె కొడితే ఏమి ఫలం కొడితే గోల్కొండ నే కొట్టాలని 17వ శతాబ్దంలోని దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. వారిలోని పోరాటపటిమని అనుసరించి రాజ్యాధికారం దిశగా గౌడ సోదరులు పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు . అనంతరంచర్ల బూత్కూర్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌడ నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాములు గౌడ్ ఏరూకొండ లక్ష్మయ్య గౌడ్ ,ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ,అరుకాల శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్ ,కత్తి తిరుపతి గౌడ్ ,దూలం తిరుపతి గౌడ్, కత్తి ప్రేమ్ గౌడ్ ,కత్తి నీలేష్ గౌడ్ ,దరిపెల్లి సంపత్, వాసన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు??

## సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 18(భారత శక్తి):భారత తొలి తెలుగు విప్లవకారుడు, మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సామాజిక సమానత్వం.. బహుజనులకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న గౌడ్ అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు అని కొనియాడారు. సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని చింతకుంట, రేకుర్తి చౌరస్తా, అల్గునూరు వంతెన వద్ద వెలిచాల రాజేందర్ రావు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాజేందర్ రావు హాజరయ్యారు. అనంతరం రాజేంద్రరావు మాట్లాడుతూ తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజుల్లో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన ఆ సమాన్యుడు సర్వాయి అని గుర్తు చేశారు. అతి సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన నాడు మొగల్ చక్రవర్తుల వెన్నులో భయం పుట్టించిన ఘనుడు అని పేర్కొన్నారు. గోల్కొండ కోట పై జెండా ఎగరవేసిన బహుజనల ముద్దుబిడ్డ అని కొనియాడారు. 1650 వ సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ ప్రస్తుత జనగామ జిల్లా కిలాషాపూర్ గ్రామంలో సర్వాయి జన్మించారని పేర్కొన్నారు. రాజ్యాంగం.. చట్టాలు లేని రోజుల్లోనే ప్రజల హక్కుల కోసం గుర్తు చేశారు. మొగల్ సైన్యాన్ని ఎదిరించి నిలబడిన విరుడని అని కొనియాడారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సర్వాయి పాపన్న విగ్రహాలు 4000 ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన జీవిత గాథలు.. పోరాట స్ఫూర్తి రాబోయే తరాలకు తెలియజేసేందుకు ప్రతి గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ ఉపాధి రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేందుకే 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించి తీరుతుందని రాజేందర్ రావు స్పష్టం చేశారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చు అని నిరూపించారని పేర్కొన్నారు. విద్యా ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, గౌడ సంఘం నాయకులు, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 265 దరఖాస్తులు

### సత్వర చర్యలకు అధికారులకు కలెక్టర్ ఆదేశం



కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు (భారత శక్తి)కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 265 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఆన్లైన్లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ పాల్గొన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ భవనాల పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను అవసరమైన వివిధ శాఖలకు కేటాయిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంపై విస్తృత అవగాహన కల్పించాలని మెప్మా, డిఆర్డిఓ అధికారులకు సూచించారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయం కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 18: ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 69 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అధికార యంత్రాంగంపై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు, పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని రిపోర్ట్ ను కలెక్టరేట్ లో అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, కలెక్టరేట్ ఏఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొఘలుల నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

మంథని మొఘలుల సామ్రాజ్య నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు.సోమవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,గౌడ సంఘం నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్ లు మాట్లాడుతూమొఘులు రాజులు వారు విధించినటువంటి పన్నులు, హింసించిన తీరుపై సర్దార్ పాపన్న తిరుగుబాటు చేయడం జరిగింది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలను కలుపు కొని గోల్కొండ కోటపైన బహుజన జండా ఎరవేసి గోల్కొండ కోటను ఆస్థానంగా ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట నుండి పరిపాలన చేశారన్నారు.

# ప్రజా ప్రదేశాల్లో అధిక శబ్ద పరికరాలు(డిజే) వినియోగంపై నిషేధం.

### -ఉల్లంఘన చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18: జిల్లా పరిధిలో డిజేలు (హై వాల్యూం మిక్సర్లు), లౌడ్ స్పీకర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వంటి అధిక శబ్ద పరికరాలను ప్రజా ప్రదేశాలలో వినియోగించడం పై జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. జిల్లాలోని కొన్ని వాణిజ్య సంస్థలు ఇటువంటి పరికరాలను తయారు చేస్తూ కిరాయికి ఇవ్వటం వల్ల ప్రజలకు అసౌకర్యం, చిరాకు కలిగించడం తో పాటు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.

చట్టపర నిబంధనల ప్రకారం:


– పగటి వేళల్లో (ఉ. 6:00 %–% రా. 10:00) నివాస ప్రాంతంలో 55 డెసిబెల్స్, వాణిజ్య ప్రాంతంలో 65 డెసిబెల్స్ శబ్ద పరిమితి మాత్రమే అనుమతించబడింది.

– రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు డిజేలు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు వాడరాదు.

– సైలెంట్ జోన్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్ స్పీకర్లు, డిజేలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదు.

– ఎవరైనా లౌడ్ స్పీకర్లు లేదా డిజేలను వాడాలనుకుంటే సంబంధిత సబ్ డివిజన్ పోలీస్ అధికారి (ఎస్ డి పి ఓ) నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలి.

– ఉల్లంఘన చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి.



–నిర్మల్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులకు (ఎస్ హెచ్ ఓ ఎస్) ఈ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

నిర్మల్ జిల్లా పోలీసులు ప్రజలను విజ్ఞప్తి చేస్తూ తగు సూచనలు..


శబ్ద కాలుష్యం నియంత్రణలో భాగస్వాములై సహకరించండి.

చట్టం విరుద్ధంగా అధిక శబ్ద పరికరాలను వాడవద్దు.

ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తప్పవు. అని విజ్ఞప్తి చేశారు.

పక్క రాష్ట్రాల నుండి ఇవి తీసుకువచ్చి వాడుతున్నట్లయితే 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి అని కోరారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధ లతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు18:పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు తెలిపారు.రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్

%https://policeportal.tspolice.gov.in

%ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

## బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

భారత శక్తి ప్రతినిధి, మంచిర్యాల, ఆగస్టు 18:బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం సాధించవచ్చని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.



మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత, నమ్మకమే వ్యాపార అభివృద్ధికి మూలం



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు18:సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యతతో కూడిన నిత్యవసర సరుకులు జిఎన్ఆర్ సూపర్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ, భీమవరంలో గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెలకొల్పిన జిఎన్ఆర్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమారం, హసన్పర్తి చుట్టుపక్కల ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు, అన్ని రకాల వస్తువులను అందుబాటులోకి తీసుకువచ్చిన జిఎన్ఆర్ సూపర్ మార్కెట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. 60 సంవత్సరాలుగా జిఎన్ఆర్ యాజమాన్యం నగరంలోని వివిధ ప్రాంతాలలో వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందారని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి తరుణంలో ప్రస్తుతం మార్కెట్లలో కార్పొరేట్ స్టోర్స్ లు విచ్చలవిడిగా వ్యాపారాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో జిఎన్ఆర్ యాజమాన్యం పేద మధ్యతరగతి కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇతర వస్తువుల అమ్మకాలు ఎన్నో సంవత్సరాల నుండి నిత్యవసర సరుకులు విక్రయించే వ్యాపారంలో పేరు ప్రఖ్యాతులు పొందారని తెలిపారు. వివిధ కంపెనీల పేరుతో నెలకొల్పబడ్డ రిలయన్స్, మోర్ వంటి స్టోర్స్ లలో విక్రయించే నిత్యవసర సరుకులు, ఇతర వస్తువుల కంటే జి ఎన్ ఆర్ సూపర్ మార్కెట్లో ప్రతి సామాన్య మానవుడికి ఆరోగ్యవంతమైన, నాణ్యతతో కూడిన నిత్యవసర సరుకులు ప్రతి ఒక్కరికి అందుబాటు ధరలలో లభిస్తాయని తెలిపారు. అనంతరం గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ భీమారంలో రెండవ బ్రాంచ్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా జిఎన్ఆర్ పేరుతో వ్యాపార వాణిజ్య కార్యకలాపాలను సమిష్టిగా కొనసాగిస్తున్నామని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని స్టోర్స్ ను ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండా శ్రీనివాస్ జిఎన్ఆర్ సూపర్ మార్కెట్ చైర్మన్ తండ్రి గుండా కృష్ణమూర్తి, సోదరుడు గుండా నాగేశ్వరరావు, కుమారులు చైతన్య, పృథ్వీరాజ్, 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాసులు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, వ్యాపారవేత్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 18: స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాషపూర్ గ్రామంలో జన్మించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారు. గోల్కొండ కోటపై 12,000 మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్%–%భువనగిరి ప్రాంతాలను జయించారు. భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 23తర్వాత ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 18 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేడు ఉదయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గడ్ భేటీ అయ్యారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధత, ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధించిన గడువుపై చర్చించారు. సెప్టెంబర్ చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించనున్నారనే దానిపై ఓ క్లారిటీ వచ్చేందుకు కీలకంగా భావిస్తున్న ఖంఅ సమావేశం తేదీ ఖరారుపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సెప్టెంబర్ నెలాఖరులోపు ఎన్నికలను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా తేలకపోవడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశం



ఎల్ బీ నగర్, ఆగష్టు 18 (భారత శక్తి):

నిన్న గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురాపురి కాలనీ రోడ్డు నెంబర్ రెండు వర్తకులు వినతి మేరకు అక్కడ ఎల్బీనగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్తో కలిసి పర్యటించడం తెలిసిందే. సోమవారం సుధీర్ రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గల్లీలో దాదాపు 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణ పనుల కోసం రోడ్డును తవ్వి పడేసి ఇప్పుడికి కూడా ఎక్కడ ఉన్న పనులు అక్కడే ఉండడం వల్ల వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కేవలం అధికారుల మధ్య అవగాహన లోపం వల్లే ఈ సమస్యలు ఉత్పన్నం అయ్యాయని, అలాగే ఈ రోడ్డు పనుల నేపథ్యంలో తవ్విన రోడ్డు స్థలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక డ్రైనేజీ పొంగిపొర్లుతుందని అన్నారు. వారికి పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, ఈ రోడ్డు క్రింద కరెంటు వైర్లు ఉండడం వల్ల ఆలస్యం జరుగుతుందని, స్థానిక ఎలక్ట్రిక్ అధికారులతో మాట్లాడాలని కోరారు. వెంటనే సుధీర్ రెడ్డి ఎలక్ట్రిక్ డిఈకి ఫోన్ చేసి అక్కడ పరిస్థితులు వివరించారు. వారు కూడా సానుకూలంగా స్పందించి స్థానిక అధికారులతో కలిసి పనులు చేస్తామని తెలిపారు. అనంతరం జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతానికి వ్యాపారులకు తాత్కాలిక ఉపశమనం కలిగించాలని తెలిపారు. అలాగే ఆ రోడ్డు పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయాలనీ తెలిపారు. అలాగే పక్కన ఉన్న రోడ్ల నందు కూడా మరోసారి పర్యవేక్షించి రాబోయే రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఒకరికొకరు సమన్వయంతో పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, జీహెచ్ఎంసీ డీఈ. వినయ్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ రజిత, ఇతర అధికారులు స్థానిక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం కోసం సన్నాహాలు..

- ఈనెల 20 న రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్
- సంబంధిత పోస్టర్, టి షర్ట్ ల ఆవిష్కరణ..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి తదితరులు..



ఎల్బీనగర్, ఆగష్టు 18 (ఆదాబ్ హైదరాబాద్):

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించనున్న "రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్ " కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, టీ షర్ట్ లను సోమవారం రోజు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు ఆవిష్కరించారు. కొత్తపేట నుంచి సరూర్ నగర్ స్టేడియం వరకు రన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రన్ కార్యక్రమంలో క్రీడాకారులు, యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు సూచించారు. స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులు దొంతి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి, నాయకులు లింగాల కిషోర్ గౌడ్, పాశం అశోక్ గౌడ్, వేణు యాదవ్, గణేష్ నాయక్, కంచర్ల కవిత, భాను, జాంగిర్ బాబా గౌడ్, నిరంజన్ యాదవ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, రేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైత్రివనం వద్ద వరద ఉధృతిని ఆపేదెలా..!

## కృష్ణాకాంత్ పార్కు చెరువుకు మళ్లించడంపై అధ్యయనం

## క్షేత్రస్థాయిలో అవకాశాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్, ఆగస్టు 18 (భారత శక్తి):

అమీర్‌పేట మెట్రో స్టేషన్, మైత్రివనం వద్ద వరద ఉధృతిని ఆపేదెలా అనే అంశంపై హైడ్రా దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకంగా ట్రంకు లైను ఏర్పాటు చేయడంతో పాటు..తాత్కాలిక ఉపశమనానికి ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై హైడ్రా కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం అమీర్‌పేట మైత్రివనం పరిసరాల్లో వరద కాలువలకు ఉన్న ఆటంకాలను పరిశీలించారు. అనంతరం కృష్ణకాంత్ పార్కులోని చెరువును, వరద కాలువలను తనిఖీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 10, వెంకటగిరి, రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాల నుంచి కృష్ణకాంత్ పార్కు మీదుగా పారే వరద కాలువలను పరిశీలించారు. కృష్ణకాంత్ పార్కులో ఉన్న చెరువును కూడా తనిఖీ చేశారు. పై నుంచి భారీ ఎత్తున వస్తున్న వరదను కృష్ణకాంత్ పార్కులోని చెరువుకు మళ్లిస్తే చాలావరకు వరద ఉధృతిని కట్టడి చేయవచ్చుననే అభిప్రాయానికి హైడ్రా కమిషనర్ వచ్చారు.

చెరువుకు మళ్లించి వరద కట్టడి..?

పై ప్రాంతాల నుంచి వచ్చే వరదను కృష్ణకాంత్ పార్కులో ఉన్న చెరువుకు మళ్లించి కొంతమేర ఉధృతిని తగ్గించవచ్చనే అంశంపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. 7 ఎకరాల మేర పార్కులో చెరువుంది. ఆ చెరువును 12 ఎకరాల వరకూ విస్తరించడానికి వీలుంది. ఇలా 120 మిలియన్ లీటర్ల నీటిని కొన్ని గంటలు హోల్డ్ చేసి.. వర్షం తగ్గిన తర్వాత కిందకు వదిలితే వరద ఉధృతిని కొంతవరకు తగ్గుతుందని భావించారు. ప్రస్తుతం కృష్ణకాంత్ పార్కులోని చెరువులోకి నీరు వెళ్లకుండా.. నేరుగా మధురానగర్ మీదుగా అమీర్‌పేటకు వచ్చి చేరడంతో మెట్రో స్టేషన్ కింద భారీ మొత్తంలో వరద నీరు నిలిచిపోతోందని అభిప్రాయపడ్డారు. కృష్ణకాంత్ పార్కులోని చెరువు నుంచి మధురానగర్ మీదుగా అమీర్‌పేట మెట్రో స్టేషన్ వరకూ 1100 మీటర్ల బాక్సు డ్రైన్ ఉంది. అమీర్‌పేట వద్ద భూమి సమాంతరంగా ఉండడంతో పై నుంచి భారీమొత్తంలో వచ్చిన వరద కిందకు వెళ్లడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని హైడ్రా అధికారులు కమిషనర్‌కు తెలిపారు. దీనికి తోడు పైనుంచి వచ్చిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా వరద ప్రవాహానికి ఆటంకంగా మారుతున్నాయని పేర్కొన్నారు.





జీపీఆర్ ఎస్ ఆటంకాలను గుర్తించాలి..

అమీర్‌పేట - సంజీవరెడ్డి నగర్ ప్రధాన రహదారిని వరద నీరు దాటేందుకు వేసిన పైపు లైన్లలో ఉన్న ఆటంకాలను గుర్తించేందుకు జీపీఆర్ ఎస్ (గ్రౌండ్ పెనేట్రాటింగ్ రాడర్ సర్వే) సర్వే చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. దీని ద్వారా పైపులైన్లలో పేరుకుపోయిన పూడికను గుర్తించడం జరుగుతుందన్నారు. తొలగించడానికి వీలు కాని పక్షంలో బాక్సు డ్రైన్ల ఏర్పాటు అంశాన్ని పరిశీలించవచ్చునన్నారు. అప్పటి వరకూ మెట్రో స్టేషన్ కింద ఉన్న పైపులైన్లలోంచి వరద నీరు సాఫీగా సాగేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని హైడ్రా కమిషనర్ సూచించారు. సారథి స్టూడియో పక్కనుంచి, మధురానగర్ మీదుగా వచ్చే వరద కాలువలు రోడ్డు దాటినప్పుడు తలెత్తుతున్న సమస్యలను పరిష్కరిస్తే ఇబ్బందులుండవని అధికారులు తెలిపారు. ఇందుకు దీర్ఘకాలిక ప్రణాళిక.. తాత్కాలిక ఉపశమనం కల్పించడంపై దృష్టి పెట్టాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్యక్రమం..
- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, మంత్రులు..
- హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్..

ఎల్బీనగర్,ఆగష్టు 18 (భారత శక్తి ):

బహుజన వీరుడు, మొగలుల పాలనను ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ మహోత్సవం ఈ రోజు ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించిన ఈ భూమి పూజ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు..



అనంతరం రవీంద్రభారతిలో జరిగిన జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ, మహనీయుండి విగ్రహ భూమి పూజలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర, ఆయన గొప్పతనం చాలా కాలంగా మరుగున పడిపోయిందన్నారు. గోల్కొండ కోటను పాలించిన ఆ మహనీయుడికి ఇన్నాళ్లు సరైన గౌరవం దక్కలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారికి గుర్తింపునిచ్చేలా విగ్రహం ఏర్పాటుతోపాటు, ప్రభుత్వపరంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రజలలో ఆయన గొప్పతనాన్ని వివరిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. చరిత్ర పుటల్లో నిలిచేలా, భావితరాలకు పాపన్న చరిత్ర తెలిసేలా విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనలు తెలియజేస్తున్నాను. వీరుల చరిత్ర దాస్తే దాగదని.. చీకటిని చీల్చుకుంటూ వెలుగులా బయటికి వస్తుందని.. ఇందుకు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర ఉదాహరణ అన్నారు. బహుజనుల పక్షాన నిలబడి పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి బహుజనలందరం అండగా ఉండాలని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉండి.. రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, అవకాశాలను బహుజన వర్గాలు సాధించుకునేందుకు ముందుకు రావాలని పేర్కొన్నారు.

# హత్యకు కారకులైన వారిని సత్వరమే అరెస్టు చేయాలి...

బైండ్ల అక్కుల పోరాట సమితి అధ్యక్షులు నందిగా వెంకటేష్ డిమాండ్:

1). నేరస్తులను కాపాడిన పోలీస్ ఉన్నతాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.
2). 50 లక్షల రూపాయల పైగా పోలీస్ ఉన్నతాధికారులకు చేతులు మారినట్లు గుసగుసలు.
3). స్థానిక పోలీసు ఉన్నత అధికారులతో కాకుండా సిట్ దర్యాప్తు చేయించాలి.
4). పిల్లలను అడ్డు తొలగించుకోవాలని కుట్ర పన్నుతున్న కానిస్టేబుల్ శివకుమార్.

ముఖ్యమంత్రి, డిజిపి కలుగ చేసుకోవాలని మహిళా సంఘాలు, కుటుంబ సభ్యులు.

ఎల్బీనగర్ : భారతశక్తి.

సాగర్ రోడ్ యాచారం మండలం గునుగల్ గ్రామం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గత నెల హత్యకు గురైన మహిళకు న్యాయం జరగాలని ఈరోజు పెద్ద ఎత్తున బైండ్ల హక్కుల పోరాట సమితి,మహిళా సంఘాలు, కుటుంబ సభ్యులు వివిధ ప్రజాసంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. బైండ్ల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నందిగామ వెంకటేష్ మాట్లాడుతూ హత్యకు కారకులైన కానిస్టేబుల్ శివకుమార్ ,నందిగామ శిరీష ,ఓనమ్మ బాధ్యులైన ఇతరులను సత్వరమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును స్థానిక పోలీసు ఉన్నతాధికారుల నుండి తప్పించి సిట్ దర్యాప్తు చేయించాలని హత్యకు గురైన మహిళ గతంలో తన భర్త కానిస్టేబుల్ వేధింపులు , అక్రమ సంబంధం పై పలుసార్లు తన గోడును ఉన్నతాధికారులకు వెళ్లబోసుకున్న న్యాయం చేయలేకపోయారని, ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే నిండు ప్రాణం కోల్పోయిందని , ఇప్పటికీ పోలీస్ ఉన్నతాధికారులు కానిస్టేబుల్ శివకుమార్ కు కొమ్ముకాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. పిల్లలను అడ్డు తొలగించుకోవాలని కుట్ర పన్నుతున్నాడని 50 లక్షల పైగా పోలీసు ఉన్నతా అధికారులకు చేతులు మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నట్లు ఇప్పుడు అదే పందాగా పిల్లలను అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నట్లు అతని కదలికలు తెలుసునాయని హత్య చేసిన హంతకులపై చట్టరీత్యా శిక్షించాలని ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపి కలుగ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సంఘటనకు ముందు తర్వాత హత్యకు కారకులైన వారి యొక్క కదలికలు సెల్ ఫోన్ కాల్ రికార్డు ,వాట్సప్ చాటింగ్



ఆధారాలు సేకరించి హత్యకు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని కేసులు నమోదు చేసి శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి కొత్త రూపు... సీఆర్డీఏ సమావేశంలో చంద్రబాబు సర్కార్ కీలక అడుగులు

* రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.904 కోట్ల కేటాయింపు
* మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు భూ సమీకరణకు ఆమోదం
* సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశంలో 9 ప్రతిపాదనలకు ఆమోదముద్ర
* అమరావతిలోని కీలక ప్రాజెక్టుల కోసం ప్రత్యేక ఎస్పీవీల ఏర్పాటు
* విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా చెరొక 100 ఎకరాలు

అమెరికా, ఆగష్టు 18(భారత శక్తి) : రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ ఆమోదించింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటీ ఆమోదించింది. గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్ లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సీవరేజ్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

**ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం**

రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తిచేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్ఠాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్థిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి: భట్టి విక్రమార్క



హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి): తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు.

## కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి : నిర్మలా సీతారామన్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

* కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేశ్ భేటీ
* మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్
* ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు
* రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ

ఆంధ్రప్రదేశ్, ఆగష్టు 18 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేశ్ ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రులు జైశంకర్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలను కలిసి రాష్ట్ర ప్రాజెక్టులపై కీలక ప్రతిపాదనలు చేశారు.

## భారీవర్షాలు బీభత్సం సృష్టించే అవకాశం.. అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి): భారీ వర్షసూచనతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు. నేడు ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీవర్ష సూచన ఉందని చెప్పారు. మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయిలో భారీవర్షాలు కురుస్తున్నాయన్నారు.. సహాయక చర్యల కోసం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు... భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

* రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు
* వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన
* అమెరికా ఆరోపణలను తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ
* అమెరికా, ఐరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని కౌంటర్

ఢిల్లీ, ఆగష్టు 18 (భారత శక్తి): రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది. 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. భారత్‌అమెరికా మధ్య 2529 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.

## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి.. ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ



హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి): చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. "అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటంతోపాటు నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి"అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## కేటీఆర్ బంధువుకు బీసీసీఐ టికెట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు : టీసీఏ కార్యదర్శి గురువారెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కీలక పాత్ర పోషించారని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) కార్యదర్శి గురువారెడ్డి అన్నారు. హెచ్‌సీఏ అవకతవకల్లో క్విడ్‌ప్రోకో జరిగిందని ఆరోపించారు. సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "అన్ని రాష్ట్రాల అసోసియేషన్లు నిబంధనలు పాటించాలని బీసీసీఐ చెప్పింది. కోర్టుల్లో కేసులు వేస్తూ హెచ్‌సీఏ అవకతవకలకు పాల్పడింది. కమిటీల్లో మంత్రులు ఉండొద్దని చెప్పినా బీసీసీఐ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సబ్ కమిటీలో కేటీఆర్ కొనసాగారు. కేటీఆర్ బంధువు రాజ్ పాకాలకు బీసీసీఐ టికెట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు. ఆడిట్ రిపోర్టులోనూ అవకతవకలకు పాల్పడ్డారు. పదేళ్ల నుంచి ఒకే ఆడిట్ రిపోర్టును ప్రతిసారీ కాపీ పేస్ట్ చేసి పాస్ చేస్తున్నారు. ఏటా క్లబ్బుల అభివృద్ధికి రూ.6.10కోట్లు ఇస్తున్నారు. టీమ్‌లు లేని క్లబ్బులకు కూడా డబ్బులు ఇచ్చారు. హెచ్‌సీఏ పరిపాలనా వ్యవహారాలకు కూడా నెలకు రూ.12కోట్లు కేటాయించారు. నెలకు అంత ఎలా ఖర్చు చేస్తున్నారు?" అని గురువారెడ్డి ప్రశ్నించారు.

## తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై తితిదే సమీక్ష

తిరుమల, ఆగష్టు 18 (భారత శక్తి): :తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వేడుక ఏర్పాట్లు, నిర్వహణ, సదుపాయాలపై తితిదే ఈవో జె.శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ శ్రీహర్షవర్ధన్‌రాజు, అధికారులు సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య భవనంలో జరిగిన సమావేశంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ముఖ్యాంశాలను తితిదే వెల్లడించింది. సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపింది. సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం ఉంటుందని పేర్కొంది. రద్దీని ముందుగా అంచనా వేసి జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారుల్ని ఈవో శ్యామలరావు ఆదేశించారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలన్నారు. భక్తులు ఆర్టీసీ బస్సుల్లోనే ఎక్కువగా ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయం, గ్యాలరీలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసులతో భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని, తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు.

# హైదరాబాద్ నగరం.. సురక్షితం కాదా...?



- నంబియో సేఫ్టీ నివేదికలో సంచలన విషయాలు..
- ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందా..?
- నేరాల తీవ్రత పెరిగిపోయింది..
- మహిళలు రక్షణ లేదు.. దాడులు పెరిగాయి..
- దొంగతనాల బెడదా తీవ్రతరం అయ్యింది..
- మాదక ద్రవ్యాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది..
- యువత మత్తులో జోగుతూ నేరాల బాట పడుతున్నారు..
- పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉన్నా అదుపులోకి రాని నేరాలు..
- బాధ్యత వదిలేస్తున్న తల్లి దండ్రులు, ప్రభుత్వాలు..
- నేరస్తులకు అండగా నిలుస్తున్న రాజకీయ నాయకులు..
- కోర్టుల్లో బాధితులకు న్యాయం జరగడం గగనమైపోతోంది..
- డబ్బు, రాజకీయ పలుకుబడి రాజ్యమేలుతున్నాయి..
- ఈ పరిస్థితులు మారకపోతే భవిష్యత్తులో సమాజం నాశనం అవుతుంది..
- శాంతియుత సమాజం కోసం నడుం కట్టిన " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

**హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి) :** ప్రముఖ సంస్థ నంబియో సేఫ్ట్ ఇండెక్స్ తాజాగా 2025 సంవత్స రానికి సంబంధించిన సేఫ్ట్ ఇండెక్స్ నివేదికను విడుదల చేసింది. ప్రజల భద్రత, నేరాల తీవ్రత, మహిళలపై దాడుల రేటు, దొంగతనాలు, సూదకద్రవ్యాల వినియోగం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని అధ్యయం చేసిన తరువాత ఈ నివేదికను విడుదల చేసినట్లు తెలుస్తోంది.. కాగా నంబియో సేఫ్టీ ఇండెక్స్ రిపోర్ట్ ప్రకారం భారత్ లో 10 అగ్రభాగాన ఉన్న సురక్షితమైన నగరాల జాబితాలో కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరు మొదటి స్థానాన్ని దక్కించుకుంది. మంగళూరు ప్రపంచంలోనే అత్యధిక సేఫ్టీ స్కోరు అంటే 74.2తో 49వ స్థానంలో అత్యంత సురక్షిత నగరంగా నిలిచింది. ఇక రెండో స్థానంలో గుజరాత్ లోని వడోదర సిటీ నిలవడం విశేషం..

ఇంకా ఈ బాబితాలో అహ్మదాబాద్ నగరం మూడవ స్థానం సంపాదించుకుంది.. కాగా అదే రాష్ట్రానికి చెందిన సూరత్ నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. ఇక సేఫ్టీ ఇండెక్స్ జాబితాలో రాజస్థాన్ రాజధాని జైపూర్ ఐదో స్థానం, మహారాష్ట్ర రాజధాని నవీ ముంబై ఆరో స్థానంలో నిలిచాయి. ఇక దేశంలో అత్యంత సురక్షితమైన నగరాల్లో ఏడో స్థానంలో కేరళ రాజధాని తిరువనంతపురం చోటు దక్కించుకుంది.. తమిళనాడు రాజధాని చెన్నై ఎనిమిదో స్థానంలో నిలిచింది. మహారాష్ట్రలోని పూణె నగరం తొమ్మిదో స్థానం దక్కిల చుకోగా, చండీఘడ్ 10వ స్థానంలో నిలిచింది.

అయితే సేఫ్టీ ఇండెక్స్ జాబితాలో దేశ రాజధాని ఢిల్లీ మాత్రం చివరి స్థానానికి పరిమితం అయ్యింది. అయితే మొదటి 10 స్థానాల్లో హైదరాబాద్ కు చోటు దక్కకపోవడం దురదృష్టకరం.. తెలంగాణ రాజధాని హైదరాబాదు సేఫ్టీ స్కోరు సుమారు 57.3 సాధించినా ఈ జాబితాలో సురక్షిత నగరాల మధ్యలో స్థానం సాధించలేక పోయింది. ఇక ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం సైతం 63.03 సేఫ్టీ స్కోరుతో హైదరాబాదుకి కన్నా కొంచెం బెటర్ గా ఉన్నా, ప్రపంచ సురక్షిత నగరాల టాప్ జాబితాలో చోటు దక్కలేదు.



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సురక్షిత దేశాలు 2025 జాబితాను నంబియో సేఫ్టీ ఇండెక్స్ విడుదల చేసింది. మిడిల్ ఈస్ట్ లోని అనేక నగరాలు భద్రత పరంగా ప్రపంచ గుర్తింపు పొందాయి. టాప్ 10 వరల్డ్ సేఫ్ సిటీల్లో ఐదు ఆ ప్రాంతం నుంచే ఉన్నాయి. ఈ జాబితాలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అగ్రస్థానం లో నిలిచింది. దోహా, దుబాయ్, షార్జా, తైపీ, మనామా, మస్కట్, ది హేగ్, ట్రోండ్ హేమ్, ఐండ్ హోవెన్ ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ జాబితాలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబి అగ్రస్థానంలో ఉంది. అబుదాబి 88.8 భద్రతా సూచిక స్కోరుతో, వరుసగా తొమ్మిదో సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అత్యంత సురక్షితమైన నగరంగా అగ్ర స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇక యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశ స్థాయిలో రెండో స్థానంలో ఉంది. ప్రపంచంలో సుర క్షితమైన నగరాల్లో అబుదాబి, దోహా, దుబాయ్, షార్జా, తైపీ టాప్ 5 స్థానాల్లో నిలిచాయి.

ఈ నివేదికను అంత తేలికగా తీసుకోకూడదు.. మొదటి 10 స్థానాల్లో మహానగరం చోటు దక్కించుకోకపోవడం గురించి అందరూ ఆలోచించాలి.. మేధావులు చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. యావత్ ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తున్న ఈ తరుణంలో ఇలాంటి నివేదికలు రావడం ఆందోళన కలిగించే విషయం.. హైదరాబాద్ మహానగర మనుగడకు అత్యంత ప్రమాదం.. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి.. కారణాలను వేదకాల్సిన అవసరం కూడా ఉంది.. సురక్షితమైన నగరంలా హైదరాబాద్ ను తీర్చిదిద్దే క్రమంలో కృషి సల్పుతోంది " ఫోరం ఫేర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ".. ర్ మిషన్ యజ్ఞంలో మీరందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటోంది..

## గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి: సీఎం

హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి): సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాస్‌పూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా




తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. "గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశాం. అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరాం. తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పాం. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణను తప్పుపట్టవద్దు. దీన్ని తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదు. బీసీ రిజర్వేన్ల బిల్లును ఐదు నెలలుగా కేంద్రం పెండింగ్‌లో పెట్టింది. బీసీతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే 70 శాతం వరకు చేరుతాయి. తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం చట్టం చేసింది. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారింది." అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పరిశీలించిన ఆకుల శ్రీవాణి



ఎల్బీనగర్, ఆగష్టు 18 (భారత శక్తి): భగత్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ బస్తీ దవాఖానాలు, చెరుకుతోట కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సోమవారం ప్రత్యక్షంగా సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పరిశీలించారు. చెరుకుతోట యూపీహెచ్సీలో గత మూడు సంవత్సరాలుగా డాక్టర్ లేకపోవడం, థైరాయిడ్ టాబ్లెట్ల సరఫరాలో లోపాలు ఉండటం, చిన్న పిల్లల మందులు తగిన విధంగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు స్థానికులు కార్పొరేటర్ కు వివరించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్‌తో సమావేశమై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన ఆరోగ్య సేవలు గడప వద్దకే చేరేలా కృషి చేయడం మా ప్రధాన లక్ష్యమని ఆకుల శ్రీవాణి తెలిపారు.

## వినాయకుడి మండపానికి రూ.474 కోట్లకు ఇన్సూరెన్స్

ముంబయి, ఆగష్టు 18 (భారత శక్తి): గణపతి నవరాత్రి ఉత్సవాలకు యావత్ దేశం సిద్ధమవుతోంది. విభిన్న ఆకృతుల్లో కొలువుదీరే వినాయకుల కోసం మండపాలను ముస్తాబు చేయనున్నారు. ఖరీదైన గణేశ్‌మూర్తులు, భారీ సెట్టింగ్‌లతో తాత్కాలిక మండపాలు ప్రతి ఏటా ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఈ నేపథ్యంలో ముంబయిలోని ఓ గణేశ్ మండపానికి ఏకంగా రూ.474.46 కోట్లకు ఇన్సూరెన్స్ చేయించారని జాతీయ మీడియా కథనం పేర్కొంది. ముంబయి శివారులోని మతుంగా ప్రాంతంలో గత ఏడు దశాబ్దాలుగా జీఎస్‌బీ సేవామండల్ వినాయక చవితి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ఈసారి 71వ వార్షికోత్సవం జరగనుంది. దేశంలోనే సంపన్న వినాయకుడిగా పేరొందిన ఈ విఘ్నేశ్వరుడి వేడుకలకు ఈ ఏడాది ఏకంగా రూ.474.46 కోట్లకు బీమా చేయించారట. ఇక్కడి విగ్రహాన్ని భారీఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించనుండటమే అందుక్కారణం. గతేడాది సైతం ఈ గణేశ్ మండపానికి రూ.400.58 కోట్లకు బీమా చేయించినట్లు నిర్వాహకులు మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం పూజారులు, నిర్వాహకులు, సహాయకులు, భద్రతా సిబ్బందికి రూ.375 కోట్లకు వ్యక్తిగత ప్రమాద బీమా తీసుకున్నారు. గణపయ్యకు అలంకరించే బంగారం, వెండి, ఆభరణాలకు రూ.67 కోట్ల బీమా వర్తించనుంది. 2023, 2024ల్లో ఆ మొత్తం రూ.38 కోట్లు, రూ.43 కోట్లుగా ఉంది. అగ్నిప్రమాదం, భూకంపం ముప్పు వంటి వాటికోసం ప్రత్యేకంగా మరో రెండు కోట్ల రూపాయల బీమా తీసుకున్నారు. అక్కడి ఫర్నీచర్, కంప్యూటర్లు, సీసీటీవీలు, స్కానర్లు ఇన్సూరెన్స్ పరిధిలో ఉన్నాయి. పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద రూ.30 కోట్లు కేటాయించారు. భక్తుల సౌలభ్యం కోసం క్యూఆర్ కోడ్, డిజిటల్ లైవ్ సేవలను కూడా నిర్వాహకులు అందుబాటులోకి తెచ్చారు. భద్రతా చర్యల్లో భాగంగా ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలను కూడా ఏర్పాటుచేశారు.

## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవితలది కీలక పాత్ర

(మొదటిపేజీ తరువాయి)


గురువారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్‌సీఏ అవకతవకల్లో క్విడ్‌ప్రోకో జరిగిందని ఆయన అన్నారు. సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వెల్లడించారు. అన్ని రాష్ట్రాల అసోసియేషన్లు నిబంధనలు పాటించాలని బీసీసీఐ చెప్పిందని వెల్లడించారు. కోర్టుల్లో కేసులు వేస్తూ హెచ్‌సీఏ అవకతవకలకు పాల్పడిందని విమర్శించారు. కమిటీలలో మంత్రులు ఉండకూడదని చెప్పినప్పటికీ, బీసీసీఐ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్ కమిటీలో కేటీఆర్ కొనసాగారని ఆరోపించారు. కేటీఆర్ బంధువు రాజ్ పాకాలకు బీసీసీఐ టిక్కెట్ల కాంట్రాక్టు ఇచ్చారని ఆయన అన్నారు. పదేళ్ల నుంచి ఒకే ఆడిట్ రిపోర్టును ప్రతిసారి కాపీ పేస్ట్ చేసి,




దానిని పాస్ చేస్తూ అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం క్లబ్బుల అభివృద్ధికి రూ. 6.10 కోట్లు ఇస్తున్నారని, అయితే టీమ్‌లు లేని క్లబ్బులకు కూడా ఇచ్చారని ఆయన అన్నారు. హెచ్‌సీఏ పరిపాలనా వ్యవహారాలకు కూడా నెలకు రూ. 12 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నెలకు అంత మొత్తంలో ఎలా ఖర్చు చేశారని గురువారెడ్డి ప్రశ్నించారు.

## రామంతాపూర్ ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

హైదరాబాద్, ఆగష్టు 18 (భారత శక్తి): రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలను సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన



యువకులు.. రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా పడిపోయారు. ఈ క్రమంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.